# ట్రై నెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శనివారం 5 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## నేపాల్ వరదల్లో అద్భుతం

నేపాల్-టిబెట్ ఆకస్మిక వరదలు

తొమ్మిది రోజుల తర్వాత సొరంగంలో కార్మికులు సజీవం



2 లో

మళ్లీ అదే ప్రమాదం..

## 24 గంటల్లో రెండో ఘటన!"




2 లో

# ఇస్రో మరో ఘనత..

నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్17

ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో

జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఐ

శ్రీహరికోట నుంచి ప్రయోగం

భూస్థిర కక్ష్య నుంచి పనిచేయనున్న తొలి భారత ఇమేజింగ్ శాటిలైట్

భారత ఉపఖండంపై నిరంతరం నిఘా పెట్టే సామర్థ్యం

ఐదేళ్ల క్రితం విఫలమైన మిషన్‌కు ప్రత్యామ్నాయంగా ఈ ప్రయోగం




తిరుపతి: శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో కీలక ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంరెండో లాంచ్ ప్యాడ్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ద్వారా ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్(ూతీఎఆ)లోకి ప్రవేశపెట్టే ప్రక్రియ చేపట్టింది.సుమారు ఎనిమిది నెలల విరామం తర్వాత ఇస్రో చేపట్టిన ఈ మిషన్‌పై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ ప్రయోగం కావడం విశేషం. దాదాపు 2,268 కిలోల బరువున్న ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ-ఎఫ్17 మోసుకెళ్లిందిఈ రాకెట్ అంచనాలకు భిన్నంగా ఉండటంతో ఇస్రో దీనికి ముద్దుగా 'నాటీ బాయ్' అనే పేరు పెట్టింది. ప్రయోగానికి ముందు నుంచే ఈ రాకెట్ ప్రత్యేకతపై ఆసక్తి నెలకొంది. విపత్తులపై ముందస్తు హెచ్చరికలకు ఉపయోగం. ఈవోఎస్-05 ఉపగ్రహం ప్రకృతి విపత్తుల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించనుంది. తుఫానులు, వరదలు, భూకంపాలు వివరాలు2లో..

ఏపీ మున్సిపల్ ఎన్నికలకు

# మరో కీలక అడుగు..




అమరావతి : ఎపి లో మున్సిపల్ కార్పొరేషన్ల వార్డుల పునర్విభజన ప్రక్రియకు పురపాలక శాఖ షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం వార్డుల పునర్విభజన ప్రతిపాదనలు పంపాలని సంబంధిత కార్పొరేషన్లను ఆదేశించింది. సెప్టెంబర్ 5 నుంచి 11 వరకు ప్రతిపాదనలపై అధికారులు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. 12 న తుది ప్రతిపాదనలను పురపాలక శాఖ డైరెక్టరేట్‌కు పంపనుండగా, 13 న డిలిమిటేషన్ వార్డులను ప్రకటించి, 14 న ఎపి గెజిట్‌లో ప్రచురించనున్నారు. జివిఎంసి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి, కడప, ఏలూరు, అనంతపురం, ఒంగోలు, చిత్తూరు, మచిలీపట్నం కార్పొరేషన్లకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.

## నిర్మాతల మండలి ఎన్నికలకు డేట్ ఫిక్స్.. ఎల్లుండే పోలింగ్!"




హైదరాబాద్: ఫిల్మ్ ఛాంబర్‌లో ఎల్లుండి నిర్మాతల మండలి ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్ష పదవికి సి. కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో, మిగతా కీలక పోస్టుల కోసం రెండు ప్యానెల్స్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ప్రోగ్రెసివ్ ప్యానెల్‌కు అల్లు అరవింద్, సురేష్ బాబుల, దిల్ రాజుమద్దతు లభిస్తుండగా, మన ప్యానెల్‌కు ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు మద్దతుగా నిలిచారు. ఎన్నికల నేపథ్యంలో రెండు ప్యానెల్స్ పోటాపోటీగా తమ వివరాలు2లో..

ట్రంప్ ఒత్తిళ్లు.. మోదీ వ్యూహాలు..

# భారత్ నెక్స్ట్ స్టెప్ ఏంటి?"



ట్రంప్ ఒత్తిళ్లను అధిగమించేందుకు మోదీ వ్యూహాలు!

మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్

డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు

500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం

భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్

# ఎల్‌నినో మరింత తీవ్రం..

ఫిబ్రవరి 2027 వరకు : డబ్ల్యుఎంఓ హెచ్చరిక

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో తీవ్ర వైపరీత్యాలకు కారణమయ్యే 'ఎల్ నినో' (జుశ్రీ చీఱశీ) ప్రభావం మరింత బలపడి, రాబోయే 2027 ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (ఔమీూ) హెచ్చరించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతుండటమే ఇందుకు ప్రధాన కారణమని వెల్లడించింది.

నివేదికలోని కీలక ముఖ్యాంశాలు:

అత్యంత శక్తివంతంగా ఎల్ నినో: ఈ ఏడాది చివరి నాటికి ఎల్ నినో తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. ఇది రాబోయే నెలల్లో మరింత బలపడి, ఫిబ్రవరి 2027 వరకు కొనసాగే అవకాశం దాదాపు 100 శాతం ఉందని ఔమీూ స్పష్టం చేసిందిసముద్ర గర్భంలో భయంకరమైన వేడి: పసిఫిక్ మహాసముద్ర ఉపరితలంతో పాటు లోపలి నీటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదవుతున్నాయి. జులై, ఆగస్టు నెలల్లో కొన్ని ప్రాంతాల్లో సముద్ర అంతర్భాగ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 8 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగడం ఆందోళన కలిగిస్తోందివాతావరణ విపత్తులు: ఎల్ నినో తీవ్రత వల్ల ప్రపంచ వ్యాప్తంగా వర్షపాతం, ఉష్ణోగ్రతలలో భారీ మార్పులు వస్తాయి. దీనికారణంగా వరదలు, కరువులు, విపరీతమైన వేడిగాలులు (ఎమ్ఘ్ఖుజవం) సంభవించే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు.

భారతదేశంపై ప్రభావం:

వర్షపాతం తగ్గే సూచనలు: సాధారణంగా ఎల్ నినో కాలంలో భారత ఉపఖండంలో బలహీనమైన రుతుపవనాలు ఏర్పడి వర్షపాతం తగ్గుతుంది. ఇప్పటికే దేశంలో ఆగస్టు నెలలో



16 శాతం వర్షపాత లోటు నమోదైందిపెరగనున్న శీతాకాల ఉష్ణోగ్రతలు: ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే శీతాకాలంలో కూడా సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదై, తీవ్రమైన వేడి వాతావరణం ఉండే అవకాశం ఉంది. ఇది గోధుమ వంటి రబీ పంటలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చుఐఓడీ (×ూఱ)తో కొంత ఊరట: సెప్టెంబర్-నవంబర్ మధ్య హిందూ మహాసముద్రంలో 'పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ (ూశీంఱఱజవ ×ూఱ)' ఏర్పడే అవకాశం ఉండటంతో, ఇది ఎల్ నినో వల్ల పడే తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని కొంతవరకు తగ్గించే అవకాశం ఉందిప్రపంచ దేశాలు, విపత్తు నిర్వహణ సంస్థలు, వ్యవసాయం, నీటి వనరుల రంగాలు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఔమీూ సెక్రటరీ జనరల్ సెలెస్ట్ సాలో పిలుపునిచ్చారు.

## కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ ఫోకస్

మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన

వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు అందుబాటులోకి రావాలని ఆదేశం


భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం



## గోదావరి కాలుష్యంపై పవన్ ఫైర్..

ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై పవన్ ఆగ్రహం

స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం



2 లో

భద్రాచలం ఆలయ అభివృద్ధి

# పనులు వేగవంతం చేయాలి

భద్రాచలం, : భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిదర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ , భద్రా చలం, పినపాక, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రా పాయం వెంకటేశ్వర్లు,జారే ఆదినారాయణలతో కలసి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాలయానికి చేరుకున్నారుమంత్రి పొంగులేటిని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్,ఆలయ ఈ.ఓ దామోదర్, తహసీల్దార్ రవి కుమార్, ఆలయ అధికారులు, అర్చకులు, ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, మంత్రి పొంగులేటి వివరాలు2లో..



## విజయ్ తొలి విదేశీ పర్యటన..

ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్ లో పర్యటించనున్న విజయ్

భార్య, కుమార్తెలను విజయ్ కలుస్తాడంటూ ప్రచారం



2 లో

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం 5 సెప్టెంబర్ , 2026
www.trinetnews.com

# నేపాల్ వరదల్లో అద్భుతం

ఖాట్మండు: నేపాల్‌మహా విషాదంలో ఊహించని అద్భుతం జరిగింది. వరదల అనంతరం 10 రోజుల తర్వాత ఇద్దరు వ్యక్తులు బయటపడ్డారు. బురదలో చిక్కుకున్న ఇద్దరిని రెస్క్యూ బృందాలు రక్షించాయి. త్రిశూలీ-3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టువద్ద ఇద్దరు వ్యక్తులు చిక్కుకున్నారు. సొరంగం పూర్తిగా మూసుకుపోవడంతో కార్మికులు, ఇంజినీర్లు చిక్కుకున్నారు. ఆగస్టు 26న టిబెట్-నేపాల్ సరిహద్దుల్లోవరదలు సంభవించాయి. ఇప్పటివరకు నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 1,259 దాటింది. నేపాల్-టిబెట్ వరదల్లో దాదాపు 5 వేల మంది గల్లంతయ్యారు. థర్మల్ డ్రోన్లు, భారీ యంత్రాలతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

### మళ్లీ అదే ప్రమాదం..

# 24 గంటల్లో రెండో ఘటన!"

న్యూఢిల్లీ: నవీ ముంబై నుంచి శ్రీనగర్‌కువస్తున్న ఫ్లైట్ 6జు 225 ప్రమాదానికి గురైంది. శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలోల్యాండింగ్ అవుతుండగా ఇండిగో విమానం225) ఒక స్తంభాన్ని ఢీకొనడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. అధికారుల ప్రకారం, విమానాశ్రయంలోని బే నెం. 06లోకి విమానాన్ని తరలిస్తుండగా శుక్రవారం ఉదయం 9:02 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విమానం విజువల్ డాకింగ్ గైడెన్స్ సిస్టమ్ స్తంభాన్ని ఢీకొట్టిందని అధికారులు తెలిపారు. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని, ఎవరికీ గాయాలు కాలేదని విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. విమానంలోని మాన్యువల్ మెట్ల ద్వారా ప్రయాణికులను, సిబ్బందిని సురక్షితంగా కిందకు దించారు. ఈ ఘటనకు కారణమేమిటో తెలుసుకోవడానికి సమగ్ర విచారణకు ఆదేశించారు.

# ఇస్రో మరో ఘనత..

మొదటి పేజి తరువాయి

వంటి విపత్తులను వేగంగా గుర్తించడంతో పాటు, వాటిపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి అవసరమైన సమాచారాన్ని అందించనుంది. అంతేకాకుండా వ్యవసాయ రంగానికి కూడా ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పంటల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, భూ వినియోగంలో చోటుచేసుకుంటున్న మార్పులను గుర్తించడం వంటి కార్యకలాపాలకు ఉపగ్రహం నుంచి అందే డేటా దోహదపడనుంది. దేశ భౌగోళిక సరిహద్దులకు సంబంధించిన సమాచారాన్ని దాదాపు రియల్‌టైమ్(=ముశ్రీ ˉఅవెవ)లో సేకరించడం ఈ మిషన్‌లో ప్రధాన ఉద్దేశంగా ఉంది. దీంతో దేశ భద్రత, రక్షణ రంగానికి ఈవోఎస్-05 కీలక ఉపగ్రహంగా మారనుంది. సరిహద్దు ప్రాంతాల్లో చోటుచేసుకునే మార్పులను వేగంగా గుర్తించేందుకు ఇది ఉపయోగపడే అవకాశం ఉంది. ప్రకృతి విపత్తుల నిర్వహణ నుంచి వ్యవసాయం, భూ పర్యవేక్షణ, జాతీయ భద్రత వరకు పలు రంగాలకు ఉపయోగపడే సమాచారాన్ని అందించేలా ఈ మిషన్‌ను రూపొందించారు. ఈ ప్రయోగంతో భారత అంతరిక్ష సామర్థ్యాల్లో మరో కీలక ముందడుగు పడినట్లైంది.

# నిర్మాతల మండలి ఎన్నికలకు డేట్ ఫిక్స్.. ఎల్లుండే పోలింగ్!"

మొదటి పేజి తరువాయి

మేనిఫెస్టోలను విడుదల చేశాయి. నిర్మాతల సంక్షేమం, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, నిర్మాతల హక్కుల పరిరక్షణ తదితర అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఇరు వర్గాలు తమ ప్రణాళికలను వెల్లడించాయి. అధ్యక్ష పదవికి ఏకగ్రీవఎన్నిక పూర్తయినప్పటికీ, మిగతా పోస్టుల విషయంలో పోటీ తీవ్రంగా ఉండటంతో ఫిల్మ్ ఛాంబర్‌ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. తమకు మద్దతు కూడగట్టుకునేందుకు ఇరు ప్యానెల్స్ చివరి దశ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి

### కొడంగల్ అభివృద్ధిపై

# సీఎం రేవంత్ ఫోకస్



తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో విచ్చేసిన ఆయన, మద్దూరులో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చి నెలలోగా వేగవంతంగా పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించిన రేవంత్ రెడ్డి... కళాశాల ప్రాంగణాన్ని మరింత విశాలంగా తీర్చిదిద్దేందుకు పక్కనే ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే చేసి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. ఇదే సమయంలో గురుకుల భవన నిర్మాణానికి తమ అమూల్యమైన సొంత భూములను ఉచితంగా అందించిన దాతల ఉదారతను అభినందిస్తూ, వారికి వెంటనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

# ట్రంప్ ఒత్తిళ్లు.. మోదీ వ్యూహాలు.. భారత్ నెక్స్ట్ స్టెప్ ఏంటి?"

అమెరికా :అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనుసరిస్తున్న విధానాలు, వాణిజ్య సుంకాల ఒత్తిళ్లను తట్టుకునేందుకు ఇండియా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలతో వరుస దౌత్య చర్చలు జరుపుతూ, వాణిజ్య, వ్యూహాత్మక ఒప్పందాలకు పెద్దపీట వేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రముఖ అంతర్జాతీయ విశ్లేషణలుసైతం చెబుతున్నాయి. గత కొంతకాలంగా మిత్రదేశాలతో సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడం ద్వారా భారత్ తన ఆర్థిక, రక్షణ ప్రయోజనాలను కాపాడుకునేందుకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతోంది. అమెరికా యంత్రాంగం అనుసరిస్తున్న సుంకాల విధానాల నేపథ్యంలోనే ఈ దౌత్యపరమైన మార్పు వేగం పుంజుకుంది. గత ఏడాది ఫిబ్రవరిలో అమెరికా ప్రభుత్వం ఇండియా దిగుమతులపై పాతిక శాతం రెసిప్రోకల్ సుంకాన్ని ప్రకటించడంతో పాటు, రష్యా నుంచి చమురు దిగుమతులు కొనసాగిస్తున్నారన్న కారణంతో మరో 25 శాతం అదనపు సుంకాన్ని విధించిందీనివల్ల మొత్తం సుంకం భారం 50 శాతానికి చేరుకుంది. ఈ నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, అనంతరం జరిగిన దౌత్య చర్చల ఫలితంగా ఇరు దేశాల మధ్యా వాణిజ్య ఒప్పందం కుదిరింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయడం, అమెరికా ఇంధన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి అంగీకరించడం వంటి షరతులతో అమెరికా తన సుంకాల నిబంధనలను సవరించుకుందిఈ పరిణామాల నేపథ్యంలో భారత్ కేవలం ఒకే దేశంపై ఆధారపడకుండా ప్రపంచవ్యాప్తంగా తన భాగస్వామ్యాలను విస్తరించడంపై దృష్టి సారించింది. స్వాతంత్ర్యానంతరం భారత్ అనుసరించిన అలీనోద్యమ సిద్ధాంతం క్రమక్రమేణా మారుతూ, నేడు మల్టీ-అలైన్‌మెంట్ లేదా ఆమ్నీ అలైన్‌మెంట్ రూపంలో రూపాంతరం చెందింది. అమెరికాతో సంబంధాలను కొనసాగిస్తూనే, రష్యాతో వ్యూహాత్మక బంధాన్ని నిలుపుకోవడం, ఐరోపా దేశాలు, జపాన్, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలతో పాటు గ్లోబల్ సౌత్ దేశాలతోనూ వాణిజ్య బంధాలను బలోపేతం చేసుకోవడం ఈ కొత్త విధానం ప్రధాన ఉద్దేశంగత ఏడాది కాలంలో ప్రధాని మోదీ సుమారు 20 దేశాలలో పర్యటించగా.. 13 దేశాల అధినేతలు భారత్‌ను సందర్శించారు. కేవలం మర్యాదపూర్వక భేటీలకే పరిమితం కాకుండా.. అత్యవసర వ్యాపార ఒప్పందాలు, వాణిజ్య భాగస్వామ్యాలే లక్ష్యంగా ఈ భేటీలు సాగాయి. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ ((ఈఎఫ్ టీఏ) దేశాలతో కుదిరిన వాణిజ్య ఒప్పందం ద్వారా రానున్న సంవత్సరాల్లో భారీగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు భారత్ ప్రణాళిక సిద్ధం చేసింది. అలాగే యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు తుది దశకు చేరుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్దపీట వేయనుంది. రక్షణ రంగంలోనూ భారత్ స్వయంసమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోంది. జర్మనీతో కలిసి అత్యాధునిక జలాంతర్గాముల తయారీకి సంబంధించిన ప్రాజెక్ట్-75× ఒప్పందం తుది దశకు చేరుకోవడం దేశీయ రక్షణ రంగానికి ఎంతో కీలకం కానుంఅదే విధంగా ఫ్రాన్స్, బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా వంటి దేశాలతో సముద్ర భద్రత, షిప్‌బిల్డింగ్, సాంకేతికత మరియు అంతరిక్ష రంగాల్లో నూతన ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా భారత్ తన వాణిజ్య పరిధిని మరింత విస్తరించుకుంటోంది. అయితే ఈ దౌత్యపరమైన విజయాల వెనుక కొన్ని సవాళ్లు, విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భారత్ కొన్ని కీలక రాయితీలు ఇవ్వాల్సి వచ్చిందని, ఇది వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిపై ప్రభావం చూపుతుందని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయిఅలాగే యూరోపియన్ దేశాలతో కుదిరిన ఒప్పందాలు పూర్తిస్థాయిలో ఆమోదం పొంది అమలులోకి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, వాటిని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడం ద్వారానే దేశ ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో గ్లోబల్ రాజకీయాల్లో భారత్ కేవలం ఒక దేశంతో నడిచే శక్తిగా కాకుండా, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగల శక్తివంతమైన ధ్రువంగా ఎదుగుతుందా లేదా అనేది ఈ ఒప్పందాల విజయవంతమైన అమలుపైనే ఆధారపడి ఉంటుంది. దేశీయంగా పారిశ్రామికోత్పత్తిని పెంచుతూ, విదేశీ పెట్టుబడులను సక్రమంగా వినియోగించుకోవడం ద్వారానే ఈ దౌత్య వ్యూహాలు సార్థకతను సంతరించుకోగలవు.

# భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి

సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవ స్త్రాలను అందజేసి ఆశీర్వదించారు అనం తరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పను లను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించారు. చిత్రకూట మం డపం పరిసరాలను, గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీ ధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్(ను, ఆర్కిటె క్చర్లను సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఆదేశిం చారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు



జారీ చేశారు. రు. 276 కోట్ల నిధులు ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. దక్షిణాయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రం ఆలయ అభివృద్ధికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట వివిధ శాఖల అధికారులు,ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ తొలి విదేశీ పర్యటన..



తమిళనాడు :ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తన తొలి అధికారిక విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రానికి భారీగా పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్ లో పర్యటించనున్నారు. లండన్‌లో జరిగే పలు కీలక పారిశ్రామికవేత్తల సమావేశాల్లో పాల్గొని ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారుఅయితే, ఈ పర్యటన కేవలం అధికారిక కార్యకలాపాలకే కాకుండా ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించింది అంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల విజయ్ భార్య సంగీత విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో వారిద్దరి మధ్య మనస్పర్థలు తొలగిపోయాయనే వార్తలు జోరుగా వినిపిస్తున్న నేపథ్యంలో, లండన్‌లో నివసిస్తున్న భార్య సంగీత, కుమార్తె దివ్యలను ఆయన ఈ పర్యటనలో కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఇదే సమయంలో నటి త్రిష కూడా ఓ షూటింగ్ నిమిత్తం యూరప్‌లోనే ఉండటంతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి, రాష్ట్రంలో పెట్టుబడులు సాధించే ముఖ్యమైన లక్ష్యంతో పాటు వ్యక్తిగత జీవితపు ప్రాధాన్యతల నడుమ సీఎం విజయ్ తొలి విదేశీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

# గోదావరి కాలుష్యంపై పవన్ ఫైర్..



అమరావతి: రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

పుష్కర కాలంగా పన్ను ఎగవేత

2016 నుంచి కాతేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు. గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యంఅధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావపరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారుఇక ఉపేక్షించేది లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే సమన్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

### దమ్ముంటే హరీశ్ రావు

# భార్య నాపై పోటీ చేయాలి: కవిత

**తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్న కవిత**

**తాను సీఎం కావాలని కోరుకుంటున్నానని వెల్లడి**

**బీజేపీతో హరీశ్ రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపణ**



తెలంగాణలో రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి చేరాయి. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత... బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ధైర్యముంటే హరీశ్‌రావు తన భార్యను తనపై పోటీకి దింపాలని బహిరంగ సవాల్ విసిరారు. తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించిన కవిత... హరీశ్‌రావు నేరుగా బరిలోకి రాకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమని భావిస్తే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన తన భార్యను బరిలోకి దించవచ్చని, ఆమె తనపై పోటీ చేసినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. గతంలో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేసిన కవిత... వచ్చే ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు సంకేతాలిచ్చారుఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను కవిత బహిరంగంగా వెల్లడించారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు బీజేపీతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

## రెడ్ బుక్ పాలనపై కాకుండా విద్యాశాఖపై దృష్టి పెట్టాలి: జగన్

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



ఏపీ వార్తలు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ పనితీరు మరియు అక్షరాస్యత శాతాలపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ పలు కీలక ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రంలో అక్షరాస్యత రేటు 2026 నాటికి ఏకంగా 82.1 శాతానికి పెరిగిపోయిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రకటనపై స్పందించిన వైఎస్ జగన్, కేంద్ర ప్రభుత్వ సంస్థలు విడుదల చేసిన అధికారిక నివేదికలను తెరపైకి తెచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్–2025) నివేదికల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత శాతాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్రం నివేదికల ఆధారంగా ఏపీలో అక్షరాస్యత కేవలం 71.4 శాతంగా మాత్రమే నమోదైందని ఆయన స్పష్టం చేశారు. కేవలం రెండేళ్ల కాల వ్యవధిలో, అనగా 2024లో 72.6 శాతంగా ఉన్న అక్షరాస్యత రేటు అకస్మాత్తుగా 82.1 శాతానికి ఎలా పెరిగిపోయిందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం తప్పుడు లెక్కలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వం ఇప్పటికైనా అనవసరమైన రాజకీయ కక్ష సాధింపులు, అప్రస్తుత 'రెడ్ బుక్' పాలనపై సమయం వృథా చేయడం మానుకోవాలని జగన్ హితవు పలికారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన విద్యాశాఖపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని, విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు

## నేరాల నియంత్రణకు, కమ్యూనిటీ భద్రతకు సీసీ కెమెరాలు చాలా ఉపయోగపడతాయి బీర్ పూర్ సీసీ కెమెరాలను ప్రారంభించిన.-జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026




జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మైక్ సెట్ ను గ్రామ పాలకవర్గం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలు ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరాల నియంత్రణకు, కమ్యూనిటీ భద్రతకు సీసీ కెమెరాలు చాలా ఉపయోగపడతాయి అన్నారు.గ్రామాల్లో జరిగే చిన్నచిన్న ఘటనలను కూడా ముందే గమనించి, నివారించడానికి కెమెరాలు మైక్ సెట్ తోడ్పడతాయి అని ఎమ్మెల్యే అన్నారు..పంచాయతీ కార్యాలయం, స్థలాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దుష్ప్రవర్తన చేయడానికి భయపడతారని,దీనివల్లగ్రామంలోశాంతిభద్రతలుమెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు..

కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా, గ్రామస్థులు కూడా తమ ఇళ్ల ముందు, వ్యాపార సంస్థలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇది మొత్తం గ్రామానికిభద్రతా వలయాన్ని ఏర్పరుస్తుందని ఎమ్మెల్యే సూచించారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.



ఈ కార్యక్రమంలోసర్పంచ్ హరీష్,ఉప సర్పంచ్ జితేందర్, పాక్స్ చైర్మెన్ నవీన్ రావు, ఆలయ చైర్మెన్ శ్రీనివాస్,మండల నాయకులు మహిపాల్‌రెడ్డి,నారపాకరమేష్,గంగాధర్, సర్పంచ్ లు మారుతి లక్ష్మణ్, రంగు లక్ష్మణ్ ,వార్డుసభ్యులు సతీష్, ప్రసాద్, సుభాష్,నరేష్ ,నరేష్,భూమేష్,మల్లేష్ ,సుభాష్ ,మహేష్ ,గ్రామయూత్ఉపఅధ్యక్షులు సుభాష్,మండల కాంగ్రెస్ యూత్ ఉప అధ్యక్షులు తిరుపతి, సల్ల రాజన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో శ్రీకృష్ణ వేషధారణలో శోభాయాత్ర గుజరిగల్లి శిశుమందిర్ ఆధ్వర్యంలో వాడవాడలా ఉట్టి కొట్టి సంబరాలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

భైంసా పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ గుజరిగల్లి పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషంలో ముస్తాబై వాడవాడలా తిరుగుతూ ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు. వారి కోలాహలం, ఆటపాటలతోగుజరిగల్లి,బట్టిగల్లి ప్రాంతాలన్నీ కృష్ణమయంగా మారాయి. స్థానికులు శోభాయాత్రకు బ్రహ్మరథం పట్టారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, తోట రాము, గణేష్ నగర్ మున్నూరు కాపు సంఘంఅధ్యక్షులు,పాఠశాలప్రధానోపాధ్యాయులు గంగాధర్, గోపాల్ సార్, కాశీనాథ్, శ్రీనివాస్, సాయినాథ్ తో పాటు బట్టిగల్లి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో చిన్నతనం నుండే భక్తి భావం, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు

## చింతలూరు లో ముశీజ భాగ్యలక్ష్మివెంకట రెడ్డిల ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన ముంజం భాగ్యలక్ష్మి వెంకటరెడ్డి గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ నాయక్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి,పాక్స్ చైర్మెన్ మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు



రవీందర్రావు,కోల శ్రీనివాస్,శేఖర్ రెడ్డి, మహేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్,మోహన్ రావు, నాయకులు బాపురావు,అజయ్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఆంజనేయులు, మోహన్,రాయికల్ మాజీ



మున్సిపాల్ కో ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు రమేష్, చంద్రశేఖర్, మల్లేష్,తిరుపతి, ప్రసాద్, చంద్రశేఖర్, శ్రీనివాస్ నాయకులు మండల నాయకులుఅధికారులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేసాను -జగిత్యాల పట్టణంలో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పని చేస్తా.... -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

జగిత్యాల పట్టణ ఉప్పరి పెట్ లో వెలమ సంక్షేమ సంఘంలో 3లక్షలతో చేపట్టిన అభివృద్ధి పంజలను ప్రారంభించి,బోర్ మోటార్ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం హనుమాన్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు



సరిత రమేష్ రావు దుమాల రాజ్ కుమార్ గిరిధర్ మాజీ ఏఎంసీ చైర్మెన్ దామోదర్ రావు,సంఘం అధ్యక్షుడు భగవంత రావు నాయకులు దామోదర్ రావు,బాలే శంకర్,



రమణ రావు,ఆనంద్ రావు రాజేశ్వర్ రావు ప్రవీణ్ రావు డిఈ మిలింద్ ఏఈ విజయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు: భక్తిశ్రద్ధలతో ఉట్ల మహోత్సవాలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

గుంటూరు వార్తలు:ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ద్వాపర యుగంలో శ్రీ మహావిష్ణువు శ్రీకృష్ణుడిగా అవతరించిన ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని నగరాలు, పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీకృష్ణ ఆలయాలు, వైష్ణవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి.

ఈ వేడుకల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు కృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలతో అలరించారు. వారి అల్లరి చేష్టలు, నృత్యాలు స్థానికంగా విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో యువకులు ఉత్సాహంగా నిర్వహించిన ఉట్ల మహోత్సవాలు పండుగకు మరింత




శోభను తెచ్చాయి. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించుకున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పండుగ పూట సర్వత్రా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

## రేపు ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు కీలక భేటీ



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

అమరావతి వార్తలు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం నాడు ఉద్యోగ సంఘాల ముఖ్య నేతలతో అత్యంత కీలకమైన సమావేశం నిర్వహించనున్నారు. ఈ హై-ప్రొఫైల్ సమావేశం అమరావతిలోని అధికారిక సీఎం క్యాంపు కార్యాలయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుంది.

ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రధానంగా ఉద్యోగులకు సంబంధించిన పీఆర్సీ (పీరియాడికల్ రివిజన్ కమిషన్) అంశం, ఎప్పల నుంచో పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు (డీఏలు), అలాగే వివిధ రకాల ఆర్థిక బకాయిల చెల్లింపులపై కూలంకషంగా చర్చించి ఒక స్పష్టతకు రానున్నారు. చర్చలు అత్యంత పారదర్శకంగా మరియు సజావుగా సాగేందుకు వీలుగా ప్రతి ప్రధాన ఉద్యోగ సంఘం నుండి కేవలం ఒక్క అధికారిక ప్రతినిధిని మాత్రమే ఈ సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

ఇదిలా ఉండగా, తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మరియు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే సాధించుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో ఉద్యోగులు గత నెల 29వ తేదీ నుండి అమరావతి వేదికగా ఐకాస (జేఏసీ) ఆధ్వర్యంలో నిరసన ఉద్యమం చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రేపు జరగనున్న ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల డిమాండ్లపై సీఎం చంద్రబాబు ఎలాంటి సానుకూల నిర్ణయాలు ప్రకటిస్తారనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా తీవ్ర ఆసక్తి నెలకొంది.

## ఉల్లి ధరల నియంత్రణకు ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

అమరావతి వార్తలు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి, సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (చీజజఖీ) సహకారంతో కిలో ఉల్లిపాయలను కేవలం రూ. 35 ధరకే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు బజార్లు మరియు ప్రత్యేక కౌంటర్ల ద్వారా నేరుగా విక్రయించాలని నిర్ణయించింది.

రాబోయే పండుగల సమయాల్లో సామాన్య ప్రజలపై ధరల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. కేవలం ఉల్లిపాయలు మాత్రమే కాకుండా, పండుగల వేళ కందిపప్పు, పామాయిల్ వంటి ఇతర ముఖ్యమైన సరుకులను కూడా రాయితీ ధరలకే ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో



చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: చీఫ్ విప్ జీవీ



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

వినుకొండ వార్తలు:వినుకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు సామాన్య ప్రజలకు పూర్తి నమ్మకమైన వైద్య కేంద్రాలుగా రూపాంతరం చెందాలని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి రాజీ పడకూడదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ అంజనేయులు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు వినుకొండ పట్టణంలోని స్థానిక గంగినేని కల్యాణ మండపంలో నియోజకవర్గ వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ఈ కీలక సమావేశంలో స్థానిక వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది అందరూ ఉమ్మడిగా పాల్గొని వైద్య సేవల తీరుతెన్నులపై చర్చించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వచ్చే ప్రతి పేద రోగికి అత్యుత్తమ మరియు మెరుగైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా సేవలందించాలని పిలుపునిచ్చారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్య ప్రధాన ధ్యేయమని, వైద్య సేవల విషయంలో ఎలాంటి అలసత్వాన్ని లేదా నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఆరోగ్య రంగంలో సేవలను మరింత విస్తృతం చేసేందుకు, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వపరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా భరోసానిచ్చారు.

## పల్నాడు: కళాశాలలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

నరసరావుపేట వార్తలు:పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రముఖ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులందరూ కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో ఈ వేడుకను అట్టహాసంగా జరుపుకున్నారు.

ఈ పూజా మహోత్సవం కోసం కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ఒక సుందరమైన మండపాన్ని ఏర్పాటు చేశారు. ఆ ప్రత్యేక మండపంలో కొలువైన మహాలక్ష్మి అమ్మవారి దివ్య విగ్రహాన్ని సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలు మరియు రకరకాల పూలతో అత్యంత మనోహరంగా అలంకరించారు. అమ్మవారి ప్రతిమ ముందు వివిధ రకాల తాజా సుగంధ భరితమైన పూలు, రుచికరమైన పండ్లు, నైవేద్యాలు మరియు ప్రసాదాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు.



ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని అమ్మవారికి విశేషమైన అలంకరణలు చేశారు. అంతేకాకుండా భక్తిశ్రద్ధలతో కలశ పూజ నిర్వహించడంతో పాటు, అమ్మవారి నామస్మరణ చేస్తూ లక్ష్మీ అష్టోత్తర శతనామావళిని పఠించారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేలా జరిగిన ఈ వేడుకలో అందరూ భక్తిభావంతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## గుంటూరులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

గుంటూరు వార్తలు:గుంటూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నంబూరు – మంగళగిరి రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వ్యక్తి వయసు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు.సంఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించినప్పటికీ, మృతుడికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేదా వివరాలు సేకరించలేకపోయారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. మృతుడికి సంబంధించిన ఆచూకీ లేదా వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే వెంటనే గుంటూరు జీఆర్పీ (గవర్నమెంట్ రైల్వే పోలీస్) అధికారులను సంప్రదించాలని వారు కోరారు.

# వానల్‌పహాడ్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-వైష్ణవి విద్యానికేతన్ పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక సంబరం**

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

వానల్‌పహాడ్ లోని వైష్ణవి విద్యానికేతన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, భక్తి గీతాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణమంతా కృష్ణమయంగా మారింది. చిన్నికృష్ణుల వేషంలో చిన్నారులు చూడముచ్చటగా



కనిపించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్, కరస్పాండెంట్ సాయినాథ్, కో-ఆర్డినేటర్ రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతీయసంస్కృతి,సంప్రదాయాలనుచిన్ననాటినుండేవిద్యార్థులకుతెలియజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. శ్రీకృష్ణుని బోధనలు నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సనతన ధర్మాన్ని నేర్పే సరస్వతీ శిశు మందిరం రాయికల్ నూతన భవనం నిర్మించడానికి 1,50,111,విద్యా సేవకు చేయూత-బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

సరస్వతీ శిశు మందిరం అభివృద్ధికి మచ్చ విజయ నారాయణ బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు)?1,50,111/- (ఒక లక్ష యాభై వేల నూట పదకొండు రూపాయలు

విరాళంగా భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు బోడగం మోహన్ రెడ్డి కి అందజేశారు.

ఈ సందర్భంగా మచ్చ విజయ,నారాయణ కి హృదయపూర్వక కృతజ్ఞతలు

ఈ కార్యక్రమంలోగాజంగి అశోక్ , బొమ్మకంటి గోపాల్ , కుర్మ మల్లారెడ్డి (రాయికల్ బీజేపీ



పట్టణ అధ్యక్షులు), గంప ఆనంద్ , కుర్మ పెద్ద మల్లారెడ్డి , డా తురగ రాజారెడ్డి , మచ్చ శ్రీధర్ , మామిడాల లక్ష్మీనారాయణ , కూనరపు భూమేష్(ప్రధాన కార్యదర్శి) , కడకుంట్ల ప్రభాకర్ , లింగ శ్రీనివాస్ , బూర్ల గంగన్న , తోపారపు సురేష్ , బోడగం శ్రీకాంత్ రెడ్డి , కడార్ల శ్రీనివాస్ , జోగ గంగరాజం సామల్ల సతీష్ గారు, వాసం నర్సయ్య , దాసరి సంతోష్ పాల్గొన్నారు.విద్యా సేవే మహోన్నత సేవ మీ సహకారం -- భావితరాలకు బంగారు భవిష్యత్తు.

# మండల స్థాయి పద్య పఠనపోటీలు. తెలుగు భాషా ఫోరం జగిత్యాల వీక్లీ బజార్ ఉన్నత పాఠశాల లో పద్య పఠన పోటీల నిర్వహణ

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

జగిత్యాల మండల రూరల్ విద్యార్థులకు పద్యం పై మక్కువ పెంచడానికి, పద్యం విశిష్టతను, రాసానుభూతిని తెలియజేయుటకై ఈ ప్రక్రియను చేపట్టడం జరిగింది.ఇట్టి పోటీలలో జగిత్యాల అర్బన్ మండలం మరియు జగిత్యాల రూరల్ మండలాలలో గల ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు కేజీబీవీ పాఠశాలలు మరియు మోడల్ స్కూల్ పాఠశాలలు వాటిలో చదువుతున్న విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ జగిత్యాల రూరల్ మండల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఈ పోటీల్లో గెలుపొందిన పిల్లలకు అతిథులతో ప్రశంస పత్రం ఇప్పించడం జరుగుతుంది జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన పిల్లలకు మళ్ళీ పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ బహుమతులు జిల్లాస్థాయి లో ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ బాద్యులు శ్రీనివాస్, సీతారం, సూర్య నారాయణ రూరల్ బాద్యులు రాజశేఖర్, సత్యనారాయణ,, కుమార్ మరియు తెలుగు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారుమండల స్థాయిలో






గెలుపొందిన చిన్నారులు...వారావి "దేశభాషలందు తెలుగు లెస్స" శ్యాంసుందర్, జయశ్రీ, లాస్య. వీరిని తెలుగు ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్ దగా పాలనకు 'వంటా-వార్పు'తో సెగ పుట్టించిన బీఆర్ఎస్ శ్రేణులు.

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

-మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా 'వంటా-వార్పు' కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సాయం, గ్యాస్ సిలిండర్‌పై రాయితీ, ఇతర సంక్షేమ హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను



మోసం చేసిందని, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం బీఆర్ఎస్ చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్



ఇస్లావత్ పరమేష్ నాయక్,చింతపల్లి దీ=నా పార్టీ మాజీ ఎస్టి సెల్ అధ్యక్షులు కేతావత్ శ్రీను నాయక్, కేతావత్ కిషన్ నాయక్, బాణావత్ ప్రవీణ్ నాయక్, కొర్ర రమేష్ నాయక్, కేతావత్ బాల్సింగ్ నాయక్. కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కేర్ ఆసుపత్రి వెనుక పసికందు గుర్తింపు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

నరసరావుపేటలో గురువారం శ్రీ కేర్ ఆసుపత్రి వెనుక ఖాళీ ప్రదేశంలో 2-3 రోజుల వయస్సున్న ఆడ శిశువును గుర్తించారు. ఆసుపత్రి మేనేజర్ శిశువు ఏడుపు విని అక్కడికి వెళ్లి చూడగా, డైపర్ ధరించి ఉన్న శిశువు కనిపించింది. వెంటనే శిశువును ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల సమాచారం తెలిసిన వారు o91 94407 96244 నంబరుకు



సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఏపీ మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజనకు షెడ్యూల్ విడుదల

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

అమరావతి వార్తలు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు అలాగే మున్సిపాలిటీలలో వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియను మరింత పారదర్శకంగా మరియు సత్వరమే పూర్తి చేసేందుకు పురపాలక శాఖ తాజాగా సమగ్రమైన అధికారిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో భాగంగానే శుక్రవారం రోజున వార్డుల పునర్విభజనకు సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనలను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే పంపాలని సంబంధిత కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదేశించింది.

?ఈ ప్రక్రియలో భాగంగా రాబోయే సెప్టెంబర్ 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఈ ప్రతిపాదనలపై స్థానిక ప్రజల నుండి అభ్యంతరాలు, సలహాలు మరియు సూచనలను అధికారులు అధికారికంగా స్వీకరించనున్నారు. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులు మరియు అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం, సెప్టెంబర్ 12వ తేదీన పూర్తి స్థాయి తుది ప్రతిపాదనలను పురపాలక శాఖ



డైరెక్టరేట్‌కు నివేదించనున్నారు.

?ఆ తర్వాత సెప్టెంబర్ 13వ తేదీన డీలిమిటేషన్ పూర్తయిన నూతన వార్డుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. చివరగా సెప్టెంబర్ 14వ తేదీన దీనికి సంబంధించిన సంపూర్ణ వివరాలను అధికారిక ఏపీ గెజిట్‌లో ప్రచురించనున్నట్లు పురపాలక శాఖ అధికారులు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఈ వార్డుల పునర్విభజన ప్రక్రియ అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.

# మల్లాది విష్ణుని అడ్డుకున్న టీడీపీ నేతలు.. ఉద్రిక్తత తీవ్రం



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

ఏపీ వార్తలు:గుంటూరు జిల్లా పెదకాకానిలోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబికా అమ్మవారి ఆలయాన్ని దర్శించుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుక్రవారం ఉదయం బయలుదేరారు. ఈ పర్యటన సందర్భంగా ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.మల్లాది విష్ణు వస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి చేరుకుని ఆయన వాహనాన్ని అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో అక్కడ పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.

ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే పెదకాకాని పోలీసులు అప్రమత్తమై ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. పరిస్థితి మరింత చేయి దాటిపోకుండా పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామాల మధ్యే ఆలయానికి చేరుకున్న మల్లాది విష్ణు, అక్కడ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కోరుట్ల మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ధర్నాకు జనసేన పార్టీ నాయకుల మద్దతు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

1181 జీవో రద్దు చేయాలని కోరుట్ల మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వారి విధులు బహిష్కరించి మున్సిపల్ ఆవరణలో బైఠాయింపు చేపట్టారు, వారికి మద్దతుగా కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వెళ్లి సంఘీభావం తెలిపి పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు సాయి కృష్ణ మాట్లాడుతూ 1181 జీవో వలన కేవలం కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ లో 36 మంది ఉద్యోగుల వేతనంలో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఒక్కొకరికి 1000 రూపాయల నుండి 6500 వరకు కోతలు విధించబడుతున్నాయి అని వారు పది నుండి ఇరవై సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వారి ఉద్యోగం ఎప్పుడూ రెగ్యులరైజ్ అవుద్దో అని ఎన్నో ఆశలతో నిరీక్షిస్తూ ఉంటే నేడు రాష్ట్ర ప్రభుత్వం వారి నడ్డి విరిచినట్టు దుర్మార్గపు చర్యలు చేయడం చాలా దారుణమని, ఇంతటి కష్ట కాలంలో జీతాలు పెంచాలి కానీ తగ్గించడం చాల అన్యాయమని తెలిపారు. ఇప్పటికైనా వారికి మద్దతుగా ఈ జీవోను ఉపసంహరించి రాష్ట్రంలోని ఏ మున్సిపల్



ఉద్యోగులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేయొద్దు అని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుమ్లాపూర్ గ్రామ వార్డు మెంబర్ అడ్లగట్ట సురేష్, యూసుఫ్ నగర్ ఉప సర్పంచ్, కోరుట్ల ఉప సర్పంచ్ ల ఫోరం ఉప అధ్యక్షులు బసవేని రమేష్, వీర మహిళలు కవిత, లహరి, జనసైనికులు రాజేందర్, శశి, శ్రీనివాస్, సాయి, భాస్కర్ లు పాల్గొన్నారు.

# భైంసాలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో చిన్నారుల నృత్యాలతో కోలాహలం



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్ర నిలయం పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన ఆకట్టుకునే నృత్యాలు, భక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దీంతో పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నికృష్ణుల వేషధారణలో చిన్నారులు ఎంతో ముద్దుగా కనిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ స వి పీఠం నిర్మల్ జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్, పాఠశాల అధ్యక్షులు కొండా గంగాధర్ గౌడ్, పాఠశాల కోశాధికారి కటకం సాయినాథ్, అస్పరెంట్ స్టడీ హాల్ డైరెక్టర్ జె. శివకుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్ననాటి నుండే పిల్లలలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం నుండి నేటి తరం ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 (వీడియో)



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్‌ను అత్యంత విజయవంతంగా నింగిలోకి ప్రయోగించింది. దాదాపు 8 నెలల దీర్ఘ విరామం తర్వాత ఇస్రో చేపట్టిన ఈ ప్రయోగం ద్వారా, జీఎస్ఎల్వీ సిరీస్‌లో 19వ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.పూర్తిగా మూడు దశల్లో సాగిన ఈ అంతరిక్ష ప్రయాణం విజయవంతమై,



నిర్దేశిత కక్ష్యలోకి ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని ఖచ్చితంగా ప్రవేశపెట్టింది. రాకెట్ నింగికి పయనమైన కేవలం 19 నిమిషాల్లోనే ఈ శాటిలైట్ అనుకున్న నిర్దేశిత కక్ష్యను చేరుకుంది. శుక్రవారం తెల్లవారుజామున సరిగ్గా 2:55 గంటలకు ఈ ప్రయోగం దిగ్విజయంగా పూర్తయినట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • వాస్తవం • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం,సెప్టెంబర్,05, 2026

www.trinetnews.com

# శిరీష కుటుంబానికి అండగా ఉంటాంబిమంత్రి పొంగులేటి



- చౌటిగూడెంలోని వారి నివాసానికి వెళ్లి.. కుటుంబ సభ్యులకు పరామర్శ, ఓదార్పు
- ప్రభుత్వం నుంచి రూ. 5లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలు అందజేత

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అమానవీయ దుర్ఘటనలో.. మానవ మృగం చేతిలో ప్రాణాలు కోల్పోయిన ములకలపల్లి మండలం, చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. శిరీష నివాసానికి వెళ్లి వారి తల్లి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం నుంచి రూ. 5లక్షలు, వ్యక్తిగతంగా మంత్రి పొంగులేటి కూడా ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఈ అమానవీయ ఘటన తనను ఎంతో కలచివేసిందని, ఈ దుర్ఘటనకు పాల్పడిన వ్యక్తికి కఠిన శిక్ష పడేలా చూస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాదులోని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో, జరిగిన ఈ ఉదంతానికి సంబంధించి.. అక్కడి సీపీతో మంత్రి పొంగులేటి మాట్లాడి.. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## రాజ్యాంగ నిర్మత అంబెడ్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చేర్యలేవి




ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

కోటగిరి కోటగిరి, పొతంగల్ మండలాల మాల సహోదరులందరికి పిలుపు నిచ్చిన మాల సంఘాల నాయకులు, భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ గారి పై ఎప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆయనపై విషం చిమ్ముతూ మాట్లాడి ఇప్పుడు అంబేద్కర్ గారిని కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని రచిస్తూ భారతదేశం లో కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న పంది హమారా ప్రసాద్ పై వెంటనే పోలీస్ కేస్ చేసి ఎఫ్ ఆర్ ఐ చేసి అరెస్టు చేయాలని వాడు రాస్తున్న ఆ పుస్తకాన్ని బ్యాన్ చేయాలని నినాదాలు ఇస్తూ రేపు కోటగిరి మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 10:30 గంటలకు ధర్నా మరియు పోలీస్ స్టేషన్ లో వారిపై పిరియాదు చేసి ఎఫ్ ఐ ఆర్ చేయిద్దామని మనవి చేస్తూ రేపు అనగా 5 వ తేది శనివారం నాడు మాలలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఉమ్మడి కోటగిరి, పోతంగల్ మండలాల మాల సహోదరులు అందర్నీ కోరడం జరిగింది.

## దీభక్తిప్రపత్తులతో భారీగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు.





ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

గుడ్లవల్లేరు:మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థాన మహాక్షేత్రంలో పవిత్ర శ్రావణ శుక్రవారం రాత్రి భారీ సంఖ్యలో మహిళా భక్తులతో వరలక్ష్మి దేవి సామూహిక వ్రతాలను నిర్వహించారు. తొలుత వరలక్ష్మీ దేవికి స్వామివారి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు, మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను చేపట్టారు. సుధారెడ్డితో పాటు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ, సుమలత, ప్రసన్న మహిళా భక్తులకు అవసరమైన పూజా ద్రవ్యాలను ఆలయం వారు అందించారు.

ఈ సందర్భంగా శత సహస్ర కలాశాభిషేకాల్ని వేద పండితులు నిర్వహించారు. లక్ష్మీ కుంకుమార్చనలో అధికసంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. భూదేవి అమ్మవారిని విశేష పుష్పాలతో అలంకరించి పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ వేద పండితులు పూజలు చేపట్టారు. శ్రీ వేంకటేశ్వరునితో పాటు అమ్మవారిని దర్శించుకున్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామివారి ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాల నడుమ చేసిన అలంకరణ భక్తుల్ని తన్మయత్వానికి గురి చేసింది. వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని ఆలయంలో తొలుత లక్ష్మీ యాగం, మహాశాంతి హెమం నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు.

## 115బంగారు కుటుంబాలకు రూ.66.41లక్షల జీవనోపాధి సాయం

## గుడ్లవల్లేరులో 6వ దశ జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్.






ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

గుడ్లవల్లేరు:పేదరిక నిర్మూలన దిశగా చేపడుతున్న పీ4 జీరో పావర్టీ ప్రాజెక్టో భాగంగా గుడివాడ నియోజకవర్గంలో 6వ దశ జీవనోపాధి కార్యక్రమం ద్వారా 115బంగారు కుటుంబాలకు రూ.66,41,108 ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించి, వారి కుటుంబ ఆదాయాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నారు. మెయిల్ ద్వారా అందుతున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధి యూనిట్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ అదనపు ఆదాయాన్ని స్థిరమైన రీతిలో పెంపొందించుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బంగారు కుటుంబాలకు సూచిస్తున్నారు. బంగారు కుటుంబాల అవసరాలు, సామర్థ్యాలు, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కుటుంబ అభివద్ధి ప్రణాళికలు రూపొందించడం ద్వారా ప్రతి కుటుంబానికి అనువైన జీవనోపాధి అవకాశాలను గుర్తిస్తున్నట్లు చెబుతున్నారు. ఎంపిక చేసిన జీవనోపాధి యూనిట్ల సాధ్యాసాధ్యాలు, ఆర్థిక లాభదాయకత, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని పరిశీలించి వాటిని గ్రౌండింగ్ చేస్తున్న పీ4 బందం కషిని ఎమ్మెల్యే అభినందిస్తున్నారు. జీవనోపాధి యూనిట్ల స్థాపన అనంతరం కూడా వాటి పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారుల ఆదాయాన్ని నెలవారీగా పరిశీలించడం, ఎదురయ్యే సమస్యలను గుర్తించడం, అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా యూనిట్లను మరింత స్థిరంగా కొనసాగించేందుకు పీ4 బందం చర్యలు తీసుకుంటోందని అంటున్నారు. కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలకు కుట్టు మిషన్లు, ఆటోలు తదితర జీవనోపాధి ఆస్తులను ఎమ్మెల్యే పంపిణీ చేస్తున్నారు. అందుతున్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని లబ్ధిదారులకు సూచిస్తున్నారు. రాబోయే వారాల్లో బంగారు కుటుంబాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అనుభవాల మార్పిడి కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. జీవనోపాధి యూనిట్ల ద్వారా ఆదాయాన్ని పెంచుకున్న కుటుంబాల విజయగాథలు, అనుభవాలు, టెస్టిమోనియల్స్‌ను ఇతర బంగారు కుటుంబాలతో పంచుకోవడం ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ప్రోత్సాహం కల్పించాలని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ వేర్‌హౌసింగ్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ శ్రీ రవి కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు పోలవరపు వెంకట్రావు, ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్, తహసీల్దార్ బి.లోకరాజు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, గుడివాడ నియోజకవర్గ ప్రత్యేక అధికారి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ చింతయ్య బొంతకర్ల, ప్రాజెక్ట్ ఆఫీసర్ రఘురామ్ పల్లి, కోఆర్డినేటర్ జితేంద్ర, బంగారు మిత్రలు, బంగారు కుటుంబాల ప్రతినిధులు ఉన్నారు.

# 1000 రోజుల పాలనలో సంక్షేమంఅభివృద్ధికి పెద్దపీట.. కేటీఆర్ ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మరు: ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

హైదరాబాద్: ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు అన్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూనే ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండటాన్ని సహించలేక కల్వకుంట్ల కుటుంబం, బీజేపీ నాయకులు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీర్ల అయిలయ్య విమర్శించారు. అధికారం కోల్పోయిన అసహనంతో ఉన్న కల్వకుంట్ల కుటుంబం ప్రజలను తప్పుదోవ పట్టించడమే ధ్యేయంగా రాజకీయాలు చేస్తోందని అన్నారు. మార్చి నుంచి పాదయాత్ర చేస్తానని కేటీఆర్ నల్గొండలో ప్రకటించారని, కేటీఆర్ పాదయాత్ర చేసి ఆరోగ్యం కాపాడుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఆయన పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.

బీఆర్ఎస్‌లోహరీష్‌రావుప్రభావంపెరుగుతుండటంతో కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని, పార్టీలో హరీష్ రావు పెత్తనం పెరిగిపోతుండటంతో తన రాజకీయ భవిష్యత్తుపై కేటీఆర్ భయపడుతున్నారని బీర్ల అయిలయ్య గారు అన్నారు. తనను పార్టీ నుంచి హరీష్ రావు బయటకు పంపారని, భవిష్యత్‌లో కేటీఆర్‌ను కూడా బయటకు పంపి పార్టీని తన చేతుల్లోకి తీసుకుంటాడని కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు.

బావ వెన్నుపోటు పొడుస్తాడన్న భయంతోనే కేటీఆర్ పాదయాత్రకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. పాదయాత్ర చేస్తే పార్టీలో తన ఇమేజ్ పెరిగి తనను నాయకుడిగా గుర్తిస్తారని కేటీఆర్ భావిస్తున్నారని అన్నారు.

కేటీఆర్ పాదయాత్ర చేసినా, మోకాళ్ల యాత్ర చేసినా, చివరకు పొర్లు దండాల యాత్ర చేసినా ఫలితం మాత్రం శూన్యమేనని ఎద్దేవా చేశారు.




సరుకు లేని నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజల్లో ఆదరణ లభించదని అన్నారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పార్టీ ఖాతాలో భారీగా నిధులు ఉన్నాయని, ఆ డబ్బుతో భాజా భజంత్రీలు పెట్టుకుని, పెయిడ్ పింక్ ఆర్టిస్టులతో పాదయాత్రలు,ప్రచారకార్యక్రమాలునిర్వహించుకోవచ్చని, కానీ ప్రజలను మాత్రం నమ్మించలేరని బీర్ల అయిలయ్య గారు అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారని కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, ముందుగా మీ అయ్య కేసీఆర్‌ను అసెంబ్లీ సమావేశాలకు రమ్మని చెప్పాలని సూచించారు. ప్రతిపక్ష నేతగా జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌లో ఉంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి కూడా ఆసక్తి చూపడం లేదని, అసెంబ్లీకి రావడానికి చేతకాని కేసీఆర్ బస్సు యాత్ర చేస్తానంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు.

రైతుల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బీర్ల అయిలయ్య అన్నారు. రైతు అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే రైతు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందిస్తూ ఇప్పటి వరకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. 32 నెలల లెక్కల ప్రకారం వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.68 లక్షల కోట్లు ఖర్చు చేశామని, రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ గణాంకాలతోనే స్పష్టమవుతుందని అన్నారు.

వరి సాగు, ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్1గా నిలిచిందని బీర్ల అయిలయ్య తెలిపారు. గత యాసంగి సీజన్‌లో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 13.37 లక్షల మంది రైతులకు రూ.18,929 కోట్లు చెల్లించామని చెప్పారు. గత రెండు సీజన్లలో 1.47 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.35,077 కోట్లు చెల్లించామని తెలిపారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపడుతుంటే తామే అన్నీ చేశామని కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు.

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే స్పష్టం చేశారని బీర్ల అయిలయ్య గారు అన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో ఈసారి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో నిండలేదని, ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. అయితే కేటీఆర్ నీళ్లపై కూడా రాజకీయాలు మొదలు పెట్టారని, సాగర్ ఎడమకాల్వకు నీళ్లు విడుదల చేయాలని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

నీటి లభ్యత, ప్రాజెక్టుల పరిస్థితి, భవిష్యత్ అవసరాలను అంచనా వేసి ఎప్పుడు, ఎలా నీటిని విడుదల చేయాలో ప్రభుత్వానికి పూర్తిగా తెలుసని బీర్ల అయిలయ్య గారు అన్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే రైతులకు సూచించిందని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి తగిన వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే తప్పకుండా సాగునీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రైతులు పంటలు వేసుకుని నీళ్లు లేక పంటలు ఎండిపోయి నష్టపోతే, ఆ పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకోవాలన్నదే కేటీఆర్ ఆలోచనగా కనిపిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సహకరించాలని, రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూడకూడదని అన్నారు.

రైతులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని, కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు, నీచ రాజకీయాలను తిప్పికొట్టాలని బీర్ల అయిలయ్య గారు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, పేదలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీస్సులతో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# గిన్నె లాంటి స్వచ్ఛమైన మనసు ధర్మం వైపు నిలబడే ధైర్యం మనసులో ఉంటే విజయం ఎప్పుడూ మన వెంటే ఉంటుంది శ్రీకృష్ణ అష్టమి శుభాకాంక్షలు తో శుభోదయం

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

శ్రీ సంపద దీనివల్ల అర్థం ఏమిటంటే ఎవరి వద్ద శ్రీకాళ లేదా సంపద ఉంటుందో వారు ధనవంతులుగా ఉంటారు అయితే ధనవంతులుగా కావడం కంటే కేవలం డబ్బు ఆస్తి కూడా పెట్టడం మాత్రమే కాదు మనసు మాట చేతిలో కూడా సంపన్నులైనా ఉండాలి. అలాంటి వ్యక్తి వద్దకు ఎవరైనా ఆశతో వస్తే వారిని నిరాశగా వినికి పంపించడం శ్రీ సంపద కలిగిన వ్యక్తి వద్ద తల్లి లక్ష్మీదేవి స్పష్టంగా నివాసం ఉంటుంది రెండవది భూసంపద దీనివల్ల అర్థం ఏమిటంటే ఈ కళతో కూడిన వ్యక్తి పెద్ద భోగజానికి యజమానిగా ఉండడం కాదు కదా పెద్ద భూగభంగా అధిపతి అంటే పాలించే సామర్థ్యం కలిగి ఉండడం ఈ గుణం కలిగిన వ్యక్తిని భూకలతో సంపన్నుడిగా భావిస్తారు మూడవది కీర్తి సంపద కీర్తి అంటే శాంతి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రజల్లో ఎంతో ఆదరణ విశ్వసీయత కలిగి వ్యక్తి కలిగే ప్రజా సంక్షేమ కార్యక్రమంలో నుండి త్వరగా తీసుకొని వ్యక్తిని కీర్తికళా లేదా సంబంధం కలిగిన వ్యక్తి భావిస్తారు నాలుగవది వాణి సమ్మేహం కొంతమంది వ్యక్తులకు స్వరంలో ఒక ప్రత్యేకమైన సమూహణ శక్తి ఉంటుంది వారు మాట్లాడే విధానాన్ని ప్రజలు ఇష్టపడుతూ పోయినా కూడా ప్రశ్నించకుండా ఉండలేరు అలాంటివారు వాణి కలతూ కూడిన వారు దీనిపై తల్లి సరస్వతి దేవి ప్రత్యేక అనుగ్రహం ఉంటుంది మీరు ఈ మాటలు వింటే కోపంతో ఉన్నవారు వ్యక్తి కూడా ఒకసారిగా శాంతిస్తారు నీలా ఈ కలతో కూడిన వ్యక్తి అద్భుతమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటాడు వారి దర్శనంలో ఒక్క ప్రత్యేకమైన ఆనందం లభిస్తుంది శ్రీ హరి అనుగ్రహంతో వారిని కొన్ని ప్రత్యేకమైన శక్తులు లభిస్తాయి వారి వ్యక్తిత్వంలో ఒక్క ప్రత్యేకమైన శాంతి కలిగిస్తుంది అలాంటి వ్యక్తులు జీవితాన్ని భగవంతుడు ప్రసాదించిన ప్రసాదంగా భావించి స్వీకరిస్తారు ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటారు ఆరు కాంతి అనేది ముఖంలో ఒక ప్రత్యేకమైన ఊరును ప్రకాశాన్ని కలిగించే కళ అలాంటి వ్యక్తిని చూడగానే మనసు బుద్ధి అన్ని మరిచిపోయి వారి రూపాయికి ఆకర్షించుతారు అంటే




వారి రూప సౌందర్యం మనసు ఎంత అనుభవితం చేస్తుంది ఎంత ప్రయత్నించిన వారి ప్రభావించిన మనసు మార్చుకోలేక వారిని చూస్తూ ఉండిపోతాం అలాంటి వ్యక్తిని కాంతికలతో కూడిన వారిని భావించవచ్చు ఏడు విద్య కూడా కళ ఒకరి వద్ద విద్య ఉంటే మరో వారిలో అనేక గుణాలు సమాజంలోని కలుగుతాయి, విద్యతో సంపన్నుడైన వ్యక్తి వేదాలను తెలిసినవాడు జీవితాంతం మరియు కలతో నిష్ఠుడు యుద్ధకలతో బియ్యం కలిగిన వాడు రాజకీయాలకు మరియు ఓటమి పూట నీతితో ఇప్పుడు 8 విమాల కంటే మోసం కపట విపక్షలేని నిష్పక్షక భవం మనసులో ఇలాంటి విలీనం లేకుండా మలినం లేకుండా అలాంటి దేశం ఎలాంటి ద్వేషం లేకుండా ఆచారం ఆలోచన మరియు పరివర్తనలు నిర్మాణంగా ఉండే వ్యక్తిత్వం కలిగిన వారి హిమాల కలతో కూడిన వారిగా భావిస్తారు తొమ్మిదవ ముత్కరిన్ని శక్తి ఉత్కర్నిష్కరిణి అంటే ఇతరులను ప్రేమించే ఇతరులను సరైన మార్గంలో నడిపించే సామర్థ్యం కలిగిన వ్యక్తిని ఉత్కర్నిని శక్తితో సంపన్నుడిగా భావిస్తారు 10 నిరా అక్షర వివేకం తన జ్ఞానంతో న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకోగలిగిన వ్యక్తిని ఈ కళతో సంపన్నుడిగా భావించవచ్చు అలాంటి వ్యక్తిని వివేకవంతుడిగా ఉండడమే కాకుండా తన విజయవక్షణ జ్ఞానంతో ఇతరులను కూడా సరైన మార్గాన్ని సూచించగల సామర్థ్యం కలిగి ఉంటాడు 11 కర్మన్యత గుణం కలిగిన వ్యక్తి కేవలం మిత్రులను ప్రదేశాలు ఇవ్వడమే కాకుండా తన కూడా కష్టపడి పని చేసే వ్యక్తిగా ఉంటాడు అలాంటివారు ఇతరులను మాత్రమే కర్మ చేయాలని బోధించారు తను కూడా కర్మ సిద్ధాంతాన్ని అనుసరిస్తూ ఆచరణలో చూపిస్తారు 12 యోగశక్తి యోగం కూడా ఒక కల సాధన ఆధారంలో యోగం అంటే కనపడడం అక్కడ ఆధ్యాత్మిక అర్థంతో ఆత్మను పరమాత్మతో అనుసంధానం చేయడం అని భావించవచ్చు అలాంటి వ్యక్తులతో ఆకర్షణీయమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటారు తమ ఈ కరతోనే వారు ఇతరుల మనసును ఆకర్షించి వాటిపై ప్రవహించిన చూపును 13 అత్యారణ సత్యం చాలా చిందుగా ఉంటాడని ఉంటారు అందువల్ల సత్యాన్ని ధరిస్తూ జీవించడం అందరి వల్ల సాధ్యం కాదు అరుదైన కొందరే సత్యం మార్గాన్ని అనుసరిస్తారు ఇంతటి కిష్టమైన పరిస్థితి ఎవరైనా వారు సత్యాన్ని విడిచిపెట్టారు ఈకలతో సంపన్నుడైన వ్యక్తులను సత్యావాదులుగా పిలుస్తారు లోక కళ్యాణం మరియు సంస్కృతిక అభ్యున్నతి కోసం వారు ఎంతటి లేదా నిజమైన అందరి ముందు చెప్పడానికి వెనుక 14 వినియం దీనివల్ల అహంకార భావం ఏమాత్రం కాకని వ్యక్తిని వినాలి ఈనాడుగా భావిస్తారు ఎంత జ్ఞానం ఉన్న ఎంత ధనవంతుడు ధనం ఉన్న ఎంత బలవంతుడైన అతని వద్దకు అహంకారం రాకూడదని శరీరంతో మర్యాదగా ప్రవర్తించే వ్యక్తి ఈ కలతూ నిష్కలుగా పరిజ్ఞానించబడతాడు 15 అధిపథ్యం ఆధిపత్యం అనేది పదం వినగానే అది శక్తికి సూచిక అనిపిస్తుంది అంతే ఇది కూడా ఒక గుణమే కాకుండా అధిపత్యము అని బలం బలవంతుగా లేదా ఒత్తిడి చేసి ఇతరులపై తన అధికారాన్ని చేజాయించడం కాదు ఒక వ్యక్తి తన యొక్క అంత ప్రభావంగా ఉండడం వల్ల ప్రజలు స్వయంగా అతనిపత్యాన్ని అంగీకరించడం ఎందుకంటే అతని ఆధిపత్యం లో వారికి రక్షణ లభించాలని భావం భద్రత నమ్మకం కలుగుతుంది 16 అనుగ్రహం సామర్థ్యం ఎవరిలో అనుగ్రహించే సామర్థ్యం ఉంటుందో వారు ఎప్పుడు ఇతరులను సందేశం కోసం పనిచేయుంటారు మరొక అహంకారం కార్యక్రమాలు చేస్తూ ఉంటారు సహాయం కోసం వారి వద్దకు ఎవరైనా వచ్చినప్పుడు సహాయం చేస్తారు

# చున్నీతో చేతులు కట్టేసి.. నోట్లో రుమాలు కుక్కి.. డిగ్రీ విద్యార్థినిపై కిరాతక దాడి



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో డిగ్రీ అభ్యసిస్తున్న ఓ విద్యార్థినిపై ఇద్దరు దుండగులు అకారణంగా దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. కళాశాల ప్రాంగణంలోకి ఎవరికీ అనుమానం రాకుండా ముఖాలకు మాస్కులు ధరించి ప్రవేశించిన ఆ ఇద్దరు యువకులు, 19 ఏళ్ల విద్యార్థినిని చాకచక్యంగా వెంబడించి దారుణమైన రీతిలో దాడికి దిగారు.

ఈ కిరాతక చర్యకు పాల్పడిన అనంతరం వారు మరింత తెగించి, బాధితురాలి చేతులను ఆమె చున్నీతో గట్టిగా కట్టేసి, అరవకుండా నోట్లో రుమాలు కుక్కారు. ఆపై ఆమె దగ్గర ఉన్న మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నారు. కేవలం అంతటితో ఆగకుండా, ఆమె ఫోన్ నుంచి కుటుంబ సభ్యులకు పలు ఫోటోలు, వీడియోలను పంపి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ దారుణ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వెంటనే అప్రమత్తమై కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

# ప్రియురాలికి ఐఫోన్ గిఫ్ట్ ఇచ్చేందుకు యువకుడి గంజాయి స్మగ్లింగ్

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



ప్రియురాలి పుట్టినరోజు కానుకగా ఐఫోన్ కొనివ్వాలనే దురాశతో ఒక యువకుడు గంజాయి స్మగ్లింగ్ బాట పట్టాడు. గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న చైతన్య (21), హేమలత (20) అనే ప్రేమ జంటను ఖమ్మం జిల్లా వైరా క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఒడిశాలో కేవలం రూ.16 వేలకు 12 కిలోల గంజాయి కొనుగోలు చేసి, దానిని హైదరాబాద్‌లో రూ.6 లక్షలకు విక్రయించేందుకు వెళుతుండగా వారు పోలీసులకు పట్టుబడ్డారు. ప్రియురాలి పుట్టినరోజునకు ఐఫోన్ కొనివ్వాలనే ఏకైక ఉద్దేశంతోనే తాను గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో చైతన్య ఒప్పుకున్నాడు. ఈ గంజాయిని వీరికి విక్రయించిన ప్రధాన నిందితుడు భగవాన్ హంత్తో పాటు ఇతరుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# జగిత్యాలలో దొంగల బీభత్సం.. నాలుగు ఇళ్లలో చోరీ



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా బీమారం మండలం రంగపూర్‌లో పెళ్లి నిమిత్తం ఇళ్ల నుంచి బయటకు వెళ్లిన నాలుగు కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఈ ఘటనలో ఇళ్లలో దాచుకున్న 4 తులాల బంగారం మరియు రూ.1.50 లక్షల నగదును అపహరించుకుపోయారు. ఈ దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాలలో రికార్డు కావడంతో, పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# కొండా సురేఖపై చర్యలు సమర్థనీయం కాదు: డీకే అరుణ

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026




సీనియర్ మహిళా నాయకురాలు కొండా సురేఖను కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించిన పరిణామంపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ విస్మయం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత రాజకీయాలే కొండా సురేఖ బర్తరఫ్‌కు ప్రధాన కారణమని, ఆమెపై తీసుకున్న ఈ చర్య ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నేతపై ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆమె కుండబద్దలు కొట్టారు.

# సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం బాధాకరం: మహేష్ గౌడ్



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

కొండా సురేఖ ఉదంతంపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తొలిసారిగా స్పందిస్తూ, ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించడం తీవ్ర బాధాకరమని పేర్కొన్నారు. అయితే, పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘన జరిగినప్పుడు ఇటువంటి కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యమని ఏఐసీసీ స్పష్టం చేసిందని తెలిపారు. కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని తాము హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని, అయినప్పటికీ క్రమశిక్షణ విషయంలో ఎవరి పట్ల కూడా ఎలాంటి మినహాయింపులు గానీ వివక్ష గానీ ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# ఎంబిబిఎస్ నందు సీటు సాధించిన పూజితకు అభినందనలు తెలియజేసిన మధిర టౌన్ సిఐ రమేష్



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు కార్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న మడుపల్లి వాసి పి మురళి పెద్ద కుమార్తె సిద్దిపేట మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ నందు సీటు సాధించిన సందర్భంగా మధిర టౌన్ సిఐ రమేష్, ఎస్సై కిషోర్ అభినందనలు తెలియజేశారు. కృషి పట్టుదలతో అతి సామాన్య కుటుంబం నుండి ఎంబిబిఎస్ నందు సీటు సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మునుముందు కూడా అనేక విజయాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండి కన్నవారికి ఉన్న ఊరికి మంచి పేరు తీసుకొని రావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# మధిర 21వ వార్డులో అభివృద్ధికి బాటలు సీసీ రోడ్లు, డ్రైనేజీలకు ప్రతిపాదనలు సిద్ధం.

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు కొరకు 62 కోట్ల శాంక్షన్ అయిన సందర్భంగా 21వ వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీల కొరకు ఈరోజు కౌన్సిలర్ రంగ రూప శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్లో ముఖ్యులతో డివిజన్లో తిరిగి కాలవలు సిసి రోడ్లు గుర్తించి ఏడు సీసీ రోడ్లు 17 కలవట్లు రైల్వే ట్రాక్ పక్కన సుమారుగా 280 మీటర్ల సిసి రోడ్డు ఆమోదం కొరకు ఎస్టిమేట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్కకి, మరియు డెవలప్మెంట్ కమిటీ వారికి, మరియు మున్సిపల్ చైర్మన్ కి, నివేదిక సమర్పించడం జరిగినది

ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోట నాగరాజు, డివిజన్ ముఖ్యనాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి,నరసింహ రావు,ప్రకాష్, యూత్ నాయకులు సాహూ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘాల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

రెడ్డి జేఏసీ, రెడ్డి ఐక్యవేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఈ నెల 8న నిర్వహించనున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని రాయికల్ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చింతలపల్లి గంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం రాయికల్‌లో నిరసన దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ మండలంలోని రెడ్డి సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్ల నిధులతో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని,



రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా గత ప్రభుత్వం రెడ్డి హాస్టల్ కోసం బుద్వేల్‌లో కేటాయించిన 15 ఎకరాల భూమిని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో అదే భూమిని రెడ్డి సంఘానికి తిరిగి కేటాయించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని ప్రభుత్వ విభాగాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నేటి రాజేందర్‌రెడ్డి, ఏలేటి రాజేందర్‌రెడ్డి,గడ్డందీపక్‌రెడ్డి,కుంబాలశ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, అంబాల శివకుమార్, గడ్డం గంగారెడ్డి, యుద్ధం సుధీర్‌రెడ్డి, కొల్ల కృష్ణారెడ్డి, కురుమ మల్లారెడ్డి, పాతూరి జలపతి రెడ్డి, జిల్లాల చిన్నమల్లారెడ్డి, నాగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పాతూరి రమాపతి రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దమ్మ గంగారెడ్డి, కొయ్యడు మని, కుంభాల సంతోష్‌రెడ్డి, బేతి సత్యం రెడ్డి, బుచ్చిరెడ్డి, గడ్డం జంగారెడ్డి, మంతెన రవీందర్‌రెడ్డి, దొంగ హరికృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12న కొత్తగూడెం సభకు మధిర నుంచి వేలాదిగా తరలిరండి: మౌలానా షేక్ ముజాహిద్ పిలుపు.

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

మధిర నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చి ముస్లిం ఐక్యతను చాటాలి: మౌలానా షేక్ ముజాహిద్

మధిర: ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 12, శనివారం నిర్వహించనున్న జిల్లాస్థాయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మధిర నియోజకవర్గ ముస్లిం సమాజానికి ముస్లిం ఐక్య సంఘం పిలుపునిచ్చింది. సభకు సంబంధించిన పోస్టర్‌ను 04.09.26 మధిర జామియా మస్జిద్‌లో ముస్లిం ఐక్య సంఘం అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాఅతి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ, ముస్లిం ఐక్య సంఘం ఆవిర్భావానికి మధిర గడ్డే పునాది అని, అందువల్ల కొత్తగూడెంలో జరుగుతున్న ఈ జిల్లాస్థాయి బహిరంగ సభతో మధిర నియోజకవర్గానికి ప్రత్యేకమైన అనుబంధం, బాధ్యత ఉన్నాయని పేర్కొన్నారు.

"మధిర నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం,ప్రతిమస్జిద్ పరిధినుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి. కుటుంబాలకు,



యువతకు, పెద్దలకు సభ సందేశాన్ని చేరవేయాలి. కొత్తగూడెం గడ్డపై మధిర నియోజకవర్గ ముస్లిం సమాజ ఐక్యత, క్రమశిక్షణ, చైతన్యం స్పష్టంగా కనిపించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న విద్యా, సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తు, సామాజిక చైతన్యం, సమాజ అభివృద్ధి మరియు రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం ఐక్యతే ప్రధాన బలం అని పేర్కొన్నారు. వ్యక్తిగత, గ్రామ, మండల భేదాలను పక్కనపెట్టి సమాజ ప్రయోజనాల కోసం ఒకే వేదికపై నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు.

"ఒక్కరి అడుగు చిన్నదిగా కనిపించవచ్చు; వేలాది మంది ఒకే లక్ష్యంతో ముందుకు నడిస్తే అది సమాజ శక్తిగా మారుతుంది. సెప్టెంబర్ 12న కొత్తగూడెం గడ్డపై మన ఐక్యతను, మన క్రమశిక్షణను, మన సామాజిక చైతన్యాన్ని చాటుదాం" అని మౌలానా షేక్ ముజాహిద్ పిలుపునిచ్చారు.సభను విజయవంతం చేయడం ప్రతి ముస్లిం ఐక్య సంఘం నాయకుడు, కార్యకర్త, సభ్యుడు తన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. గ్రామస్థాయి నుంచి విస్తృత ప్రచారం చేపట్టి, ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించి, యువతను మరియు ముస్లిం సోదరులను సమీకరించి మధిర నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, యువకులు మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు.మధిర గడ్డపై మొదలైన ఐక్యతా ప్రయాణం కొత్తగూడెం గడ్డపై మరింత బలంగా ప్రతిధ్వనించాలి."

సెప్టెంబర్ 12న కొత్తగూడెం బహిరంగ సభకు మధిర నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి భారీగా తరలిరండి.మన ఐక్యతను చాటుదాం మన సమాజ భవిష్యత్తుకు బలమైన పునాది వేయుదాం.

# ఆదివాసీ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ పూర్తి క్రియాశీలక నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా, మండల కమిటీల నిర్మాణంలో భాగంగా వివిధ పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ నియామకాల అబ్జర్వర్ గణేష్ రాథోడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాం నాయక్తో కలిసి ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా, మండల స్థాయిలో ఆదివాసీ కాంగ్రెస్ కమిటీలను మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న క్రియాశీలక నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించేలా నియామక ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు.

వివిధ పదవులకు దరఖాస్తు చేసుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆశావహులు హాజరై తమ దరఖాస్తులను సమర్పించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో భాగంగా అర్హత, పార్టీ కోసం చేసిన సేవలు, క్షేత్రస్థాయి చురుకుదనం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, డీసీసీ ఉపాధ్యక్షుడు కట్మార్ భీమ్‌రావ్, కార్యదర్శి నైతం సీతల్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్ కోవా ఇందిరా, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, టౌన్ అధ్యక్షుడు ఇమ్రాన్ హస్మి, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు టెకం గంగారాం, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, మాజీ సర్పంచ్ కాసయ్య, నాయకులు కనక నాగోరావు, ఇల్లూరు రాము, నైతం మోహన్, హరీష్, భాను చందర్, ఆత్రం తిరుపతి, బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబాపురం వద్ద రేషన్ బియ్యం లారీ పట్టివేత

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నముఠాపైపౌరసరఫరాలశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. పక్కా సమాచారంతో విజయవాడ రూరల్ పరిధిలోని అంబాపురం సమీపంలో దాడి నిర్వహించి, భారీ మొత్తంలో పీడీఎస్ బియ్యం లోడ్ చేస్తున్న లారీని పట్టుకున్నారు.

పౌరసరఫరాల శాఖ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం లారీలో సుమారు 550 బస్తాల వరకు రేషన్ బియ్యం ఉన్నట్లు తెలుస్తోంది. బస్తాలను అధికారికంగా లెక్కించిన అనంతరం మాత్రమే స్వాధీనం చేసుకున్న బియ్యం ఖచ్చితమైన



పరిమాణం వెల్లడవుతుందని అధికారులు తెలిపార

అంబాపురం సమీపంలోని ఓపెన్ ప్లాట్లలో రేషన్ బియ్యాన్ని లారీలోకి లోడ్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం పౌరసరఫరాల శాఖ అధికారులకు అందింది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు.

అధికారులు అక్కడికి చేరుకునే సమయానికి కొంతమంది వ్యక్తులు లారీలో బియ్యం బస్తాలను లోడ్ చేస్తున్నట్లు గుర్తించారు.

అయితే అధికారులను గమనించిన వెంటనే వారు చీకటిని ఆసరాగా చేసుకుని పరిసర ప్రాంతాల్లోకి పారిపోయినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి వాణి వెల్లడించారు

లారీ వద్ద ఉన్న డ్రైవర్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతని పేరు బాలసుబ్రహ్మణ్యంగా తెలిసినట్లు డీఎస్ఓ వాణి తెలిపారు.

# సేవాలాల్ మహరాజ్ ఆలయానికి స్థలం కేటాయించండి

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

నేషనల్ కమిషన్ షెడ్యూల్ ట్రైబ్స్ మెంబర్ కు పాండు నాయక్ వినతి

విజయపురిసౌత్: విజయపురిసౌత్ లోని సేవాలాల్ కీమాలాల్ జంక్షన్ వద్ద శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని నంగారాభేరి బంజారా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు,ఆలయ ధర్మకర్త కంరంటోత్ పాండు నాయక్ శుక్రవారం హైదరాబాద్ లో నేషనల్ కమిషన్ షెడ్యూల్ ట్రైబ్స్ మెంబర్ డా.జటావాత్ హ్సేన్ నాయక్ ను కలిసి విన్నవించుకున్నారు.సేవాలాల్ మహరాజ్ ఆలయం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని జూన్ 19 న ఢిల్లీ లో కమిషన్ చైర్మన్ ను కలిసి విన్నవించుకున్నట్లు తెలిపారు.రెవిన్యూ,కలెక్టర్ కార్యాలయానికి సమస్యను పరిష్కరించాలని కమిషన్ కోరినట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టనందున కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెలలో సివిల్ కోర్ట్ నిర్వహించి జిల్లా అధికారుల సమక్షంలో సమస్యను



పరిష్కరిస్తారని పాండు నాయక్ తెలిపారు.

# ముచ్చర్లలో సుద్దాల శ్రీనుకు ఘన నివాళి

## కుటుంబ సభ్యులను పరామర్శించిన కంద పెద్ద నర్సింహ

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



ముచ్చర్ల గ్రామానికి చెందిన సుద్దాల శ్రీను మృతి చెందడంతో ఆయన భౌతికకాయానికి టీ ఎంఆర్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ సందర్భంగా కంద పెద్ద నర్సింహ మాట్లాడుతూ.. సుద్దాల శ్రీను మృతి బాధాకరమని, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతూ, శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ దేవేందర్ హాజరై సుద్దాల శ్రీనుకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.
గ్రామానికి చెందిన పలువురు నాయకులు, స్థానికులు, బంధువులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్

## ఈ నెల 6వరకు జిల్లాలో పర్యటన

**- గ్రామీణ జర్నలిస్టులకు రిఫ్రెషర్ తరగతుల నిర్వహణ**

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ ఈ నెల శుక్రవారం నుంచి6వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని సీఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ కస్తూరి బాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
సెప్టెంబరు 4వ తేదీ (శుక్రవారం) సాయంత్రం 4.55 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ లో బయలుదేరి, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అనంతరం ఆర్అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.
సెప్టెంబరు 5వ తేదీ (శనివారం) ఉదయం 9.30 గంటలకు నెల్లూరులోని ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు జడ్పీ సమావేశ మందిరానికి చేరుకుంటారు. అక్కడ నెల్లూరు జిల్లాకు చెందిన గ్రామీణ జర్నలిస్టులకు నిర్వహించే రిఫ్రెషర్ తరగతుల్లో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు జడ్పీ సమావేశ మందిరం నుంచి బయలుదేరి 5.30 గంటలకు ఆర్అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.
సెప్టెంబరు 6వ తేదీ (ఆదివారం) ఉదయం 9 గంటలకు ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి బయలుదేరి 9.30 గంటలకు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం సమావేశ మందిరానికి చేరుకుంటారు. అక్కడ నెల్లూరు జిల్లాకు చెందిన జర్నలిస్టులకు నిర్వహించే రిఫ్రెషర్ తరగతుల్లో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు తిక్కన ప్రాంగణం నుంచి బయలుదేరి 5.30 గంటలకు ఆర్అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుంటారు. రాత్రి 9.15 గంటలకు ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి బయలుదేరి 9.35 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుని.
రాత్రి 9.55 గంటలకు విజయవాడకు బయలుదేరుతారని ఆ ప్రకటనలో వారు తెలిపారు.

# ద్వారకాతిరుమలలో 11న సామూహిక వరలక్ష్మి వ్రతాలు



సామూహిక వరలక్ష్మి వ్రతాల ఏర్పాట్లపై వివరిస్తున్న ఆలయ ఈవో వి. త్రినాథరావు

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 11న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వి.త్రినాథరావు తెలిపారు. శ్రావణమాస వేడుకల్లో భాగంగా ఆలయ తూర్పువైపున ఉన్న అనివేటి మండపంలో ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఓటర్ల జాబితా పై క్లైములు మరియు అభ్యంతరాలు స్వీకరణ.

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్-2026) లో భాగంగా1అర్హత తేదీ ఆధారంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్లు మరియు అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 5(శనివారం) మరియు 6 (ఆదివారం) తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు.
ఈ ప్రత్యేక తేదీలలో జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ ) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ లెవల్ ఏజెంట్లు ( బిఎల్ఏఎస్ ) తో కలిసి ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారు.
పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలు, ASDD జాబితాలు, అలాగే అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8 లను అందుబాటులో ఉంచి, ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేసి, దరఖాస్తులను స్వీకరిస్తారు.
ఈ ప్రత్యేక శిబిరాలలో ముఖ్యంగా 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు మరియు అర్హత గల యువ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు, అలాగే ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు లేని పౌరులు, పేరు లేదా ఇతర వివరాల్లో మార్పులు అవసరమైన వారు, అలాగే అభ్యంతరాలు లేదా తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించుకోవచ్చు. కావున ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం కోరుతున్నాము.

# రోడ్డు నాణ్యతను పాటించండి.



త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

కోట మండలపరిధిలో ని విద్యానగర్ నుండి గూడలి వరకు అలాగే కోట నుంచి గూడూరు వీటిఅన్నింటికీ కేంద్ర బిందువువైన కోట అస్తవ్యస్థంగా ఉన్న రోడ్ గురించి ప్రజలుగూడూరు నియోజకవర్గంశాసన సభ్యులు. పాశిం. సునీల్ కుమార్ తెలుపగా ఆయన కోట మండలం లోని రోడ్లుకు మరమ్మత్తులు జరుగుతున్న ప్రాంతని పరిశీలించి రోడ్డునాణ్యత ప్రమాణల పై అక్కడఉన్న అధికారులను అడిగితెలుసు కొన్నారు. విద్యా నగర్ లో స్కూల్ కి వెళ్లి విద్యా ర్థు. అలాగే నిత్యశీ ప్రయాణంచే ప్రయాణికులు ఏదో ఒక రకంగా రోడ్డు ప్రమాదలకుగురిలౌతున్నారని. ఎమ్మెల్యే పాశిం. ఆవేదన వ్యక్తం చేశారు .చాలా కాలం నుంచి ఈ రోడ్డు చిన్న పాటి వర్షనికే అస్త వ్య స్తంగా తయారౌ తున్నాయని. ఈగుంతలరోడ్డులో ప్రజలు ప్రయాణచాలన్న రాక పోక లు సాగించలన్న చాలా ఇబ్బందిగా ఉందన్నారు. కాబట్టి ఈ రోడ్డు వేసిటపుడు నాణ్యత ను పాటించా లాని వారిని కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి మహోత్సవములు

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని దొనకొండ శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీకృష్ణ పరమాత్మకు ఉదయం 6 గంటల నుండి ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ మహన్యాస పూర్వక గణపతి పూజ కలశ స్థాపన స్వామివారికి పంచామృతాలతో అభిషేకములు చేసి ప్రత్యేక అలంకరణ చేసి శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చనలు భగవద్గీత పారాయణం గోపూజ నిర్వహించి పొంగలి మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు

# కీసరలో రేషన్ డీలర్లకు ఘన సన్మానం..

**- పండుగలు, సెలవులు లేకుండా సేవ "అహర్నిశలు కృషిడ లబ్ధిదారులకు**
**- ఆహార భద్రత రేషన్ డీలర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు!"**
**- రేషన్ డీలర్ల సేవను గుర్తించిన కీసర మండల సామాజిక సేవ కార్యకర్తలు తుడుం శ్రీనివాస్, రాగుల రమేష్ ముదిరాజ్**
**- కీసర మండల రేషన్ డీలర్ అధ్యక్షులు పెద్దలు గౌరవ తటాకం వెంకటేష్ శర్మ, మరియు కుంటోళ్ల విజయచందర్, గండు లాలి యాదవ్ లకి గౌరవ గణ సన్మానం "**

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026




కీసర మండలంలో రేషన్ లబ్ధిదారులకు నిరంతరం బియ్యం, ఇతర ఆహార ధాన్యాల సరఫరాను ఖచ్చితంగా అందిస్తూ, ప్రభుత్వ ఆహార భద్రతా పథకాన్ని గ్రౌండ్ లెవల్‌లో విజయవంతం చేస్తున్న రేషన్ డీలర్ల సేవను గుర్తిస్తూ, ఈరోజు కీసర మండల సామాజిక సేవ కార్యకర్తలు రేషన్ డీలర్లకి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
కీసర మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు తటాకం వెంకటేష్ శర్మ మాట్లాడుతూ:
"మా రేషన్ డీలర్ల సేవను అధికారులు గానీ, నాయకులు గానీ, ఇతర అనధికారులు గానీ ఇంతవరకు గుర్తించలేదు. కానీ కీసర మండల సేవా కార్యకర్తలు మా సేవను గుర్తించడం ఎంతో సంతోషంగా ఉంది అని రేషన్ లబ్ధిదారులకు ఎప్పుడూ సమయానికి బియ్యం సరఫరా చేయడమే మా లక్ష్యం. వారి ఆశీస్సులతో ముందుకు సాగుతాము" అని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త శ్రీనివాస్, కీసరగుట్ట బుడిగ జగన్, చిలక ముత్యాలు ముదిరాజ్, పండుగ రాజలింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు గురుపూజోత్సవం వేడుకలు.

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

సెప్టెంబర్ 5 - 2026 శనివారం ఉదయం 9 గంటలకి తిక్కన ప్రాంగణం, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ సముదాయం, నెల్లూరు నందు పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.
విద్యార్థులలో జ్ఞాన వికాసంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, మానవీయత వంటి సద్గుణాలను పెంపొందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తున్న ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.
ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అంకితభావం, నిబద్ధత, నిరంతర కృషిని ప్రశంసిస్తూ 20 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 20 మంది స్కూల్ అసిస్టెంట్లు మరియు 18 మంది ప్రధానోపాధ్యాయులను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బహుకరిస్తూ సత్కరించడం జరిగింది.
విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం, కృతజ్ఞతాభావాలను వ్యక్తం చేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించేవారు మాత్రమే కాకుండా, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, విలువల పరిరక్షణకు, భవిష్యత్ నిర్మాణానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకులని వక్తలు పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను, దేశ ప్రగతికి నాణ్యమైన విద్య అందించే ఉపాధ్యాయుల కృషి ప్రాధాన్యతను ప్రముఖంగా వివరించారు.
ఉపాధ్యాయుడు ఒక వ్యక్తిని మాత్రమే తీర్చిదిద్దడు, ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని, చివరకు ఒక దేశ భవిష్యత్తును నిర్మిస్తాడు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే ఉపాధ్యాయుల సేవలుసమాజానికి ఎల్లప్పుడూ చిరస్మరణీయమైనవి. వారి త్యాగం, అంకితభావం, స్ఫూర్తి భావితరాలకు బలమైన పునాదులు వేస్తాయి. అందువల్ల ఉపాధ్యాయులను గౌరవించడం అనేది ఒక రోజుకే పరిమితమైన ఆచారం కాకుండా, విద్యకు, జ్ఞానానికి, విలువలకు మనం అందించే శాశ్వత గౌరవానికి ప్రతీకగా నిలవాలి.
సదరు కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు పాల్గొనడం జరుగునని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కొత్తవలసలో ఘనంగా పట్టా పాస్ పుస్తకాల పంపిణీ


## జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి హాజరై పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీ కొత్తవలస గ్రామంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రైతుల భూములకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు అందజేయడం ద్వారా భూ హక్కులకు మరింత భరోసా కల్పించే దిశగా ఈ కార్యక్రమం జరిగింది.
మండల తహసిల్దార్ వీరభద్ర చారి మరియు విలేజ్ రెవెన్యూ అధికారి రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి హాజరై రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన, పట్టా పాస్ పుస్తకాలు భూమిపై రైతుల హక్కులకు సంబంధించిన ముఖ్యమైన పత్రాలని, వాటిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.
రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సేవలు, రెవెన్యూ సంబంధిత సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భూములకు సంబంధించిన రికార్డుల్లో ఏవైనా సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని రైతులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో అనంతగిరి జనసేన పార్టీ మండల నాయకులు పాంగి లక్ష్మణ్, సాగర మధు, ఎగువ శోభ పంచాయతీ నాయకులు చిన్న, రామారావు, సురేష్, స్థానిక మాజీ సర్పంచ్ సింహాద్రి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర, విలేజ్ సర్వేయర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే కొత్తవలసకు చెందిన పలువురు రైతులు ఈ కార్యక్రమానికి హాజరై పట్టా పాస్ పుస్తకాలను స్వీకరించారు. తమ భూములకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు అందుకోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి మాట్లాడుతూ, రైతుల భూమి హక్కులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులకు రెవెన్యూ శాఖ ద్వారా అందాల్సిన సేవలు సకాలంలో అందేలా కృషి చేయాలని, గ్రామస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.
రైతుల భూములకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండటం, పట్టా పాస్ పుస్తకాలు అందుబాటులో ఉండటం భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ సేవలు, రుణాలు మరియు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు.
కొత్తవలసలో జరిగిన ఈ పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం రైతులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు రాజకీయ నాయకుల సమక్షంలో సజావుగా కొనసాగింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై స్థానిక రైతులు అధికారులకు, కార్యక్రమానికి హాజరైన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ ఘాతానికి ప్రైవేట్ లైన్ మాన్ మృతి

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026





విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని పాలెం పాడు గ్రామంలో జరిగింది.
ఆ గ్రామ దళిత వాడలో ఉన్న విద్యుత్ స్తంభం పై ఎక్కి సమస్య సరిచేయాలని నిమిత్తంతో
ప్రైవేటు లైన్మెన్ గా పనిచేస్తున్న దొడ్డి గుంటకయ్య (36) విద్యుత్ ఘాతానికి బలై తీగలపైనే పడి మృతి చెందాడు. గుంటకయ్య ఎక్కిన త్రీ ఫేస్ స్తంభానికి ఇటు దళిత వాడలోని ట్రాన్స్ఫార్మర్, అటు బీసీ కాలనీలోని ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ సరఫరా జరుగుతుంది అని అక్కడి ప్రజలు అంటున్నారు. ఓవైపు మాత్రమే ట్రాన్స్ఫార్మర్ ఆపి స్తంభంపై ఎక్కడంతోనే విద్యుత్ ప్రమాద బారిన పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఈ సంఘటన చూసినవారు అంటున్నారు.
ఏది ఏమైనా ఆ గ్రామానికి సంబంధించిన డిపార్ట్మెంట్ లైన్మెన్ ఆ సమయంలో అక్కడ లేకపోవడం, విద్యుత్ సరఫరా వంటి విషయాలు ప్రైవేట్ లైన్మెన్ కు తెలియకపోవడంతో ప్రమాద బారిన పడి ప్రాణాలు విడిచినట్లు అంటున్నారు.
ఇలాంటి నిర్లక్ష్యపు సంఘటనలలో ప్రైవేటు లైన్మెన్లు ఎందరో బలి అవుతున్నా డిపార్ట్మెంట్ తప్పిదాలను సరి చేయడం లేదని విమర్శిస్తున్నారు. జీవనోపాధి కోసం ప్రైవేట్ లైన్ మెన్ గా పనిచేస్తూ మృతి చెందడంతో భార్య, పిల్లల సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది.



# మూడో వార్డు లో పర్యటించిన వైస్ చైర్పర్సన్ జూపల్లి

త్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

గ్రామం మూడో వార్డు చిన్నంశెట్టి బజారులో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పర్యటించారు. మూడో వార్డు కౌన్సిలర్ చిన్నంశెట్టి శ్రీను. స్థానిక ప్రజలను కలిసి వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సంకవల్లి వీరభద్రరావు, యూత్ డైనమిక్ లీడర్ జూపల్లి ప్రమోద్, కౌన్సిలర్లు చిన్నంశెట్టి శ్రీను, తిరుమల శెట్టి వెంకన్న బాబు, మిండ హరిబాబు, నారాయణపురం వైస్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీను, దండా బత్తుల రమేష్, కర్నాటి శ్రీను, కర్నాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రంగపేట గ్రామంలో 11 లక్షల తో చేపట్టనున్న అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్




ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామంలో 11 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి, 56 లక్షలతో రంగపేట ఆలూరు వయా బతుకమ్మ కుంట ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.
గ్రామానికి చెందిన బోయిని పల్లవి మల్లేష్ ,బెక్కం అనిత శ్రీనివాస్ గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ .కొనాపూర్ గ్రామంలో దొంగరి గంగవ్వ శంకర్ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏదుల శేఖర్, ఎంపీడీవో నీరజ,ఎంపీవో సలీమ్,ఉప సర్పంచ్ నరేష్ ,పాక్స్ చైర్మెన్ గురునాథ మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మల్లేశం, శేఖర్ గౌడ్, కోల శ్రీనివాస్,సర్పంచులు సొల్లు సురేందర్, అరుణ శేఖర్, రాధా రాజు మేకల శేఖర్, మాధవి బాపిరాజు, జ్యోతి శ్రీనివాస్. రుశేంద్ర శంకర్ రెడ్డి డిఈ మిలింద్,ఏఈలు, విశ్వేందర్, తిరుమల గ్రామనాయకులు తిరుపతి, సదానందం,చంద్రయ్య,వేణు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు చందనాభిషేకం అమ్మ వారికి చెరుకు గడల అలంకరణ.




ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

జగిత్యాల పట్టణ చింతకుంట లోని సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం కృష్ణా అష్టమిశుక్రవారం అష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన చందనాభిషేకం చెరుకు గడల అలంకరణ లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసం సందర్భం గా .కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు యివ్వడం జరిగినది. అలాగే అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు.
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భారతాల సాగర్– గీత, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, పద్మావతి, సునంద, అవంతిక, సునీత, పూర్ణ, యశోద, జ్యోతి, వసంత, పావని, సుశీల, దేవిక, గంగమ్మ, ప్రియాంక, పుష్ప, వేదశ్రీ, వైష్ణవి, శ్రావణి, అరుణ, కవిత, సరోజన,అర్చకులు శ్రీహరి లు పాల్గొన్నారు.

## జగిత్యాలలో గురువందన్ కార్యక్రమంలోహాజరైఉపాధ్యాయులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సశీజయ్ కుమార్




ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో దేవి శ్రీ గార్డెన్ లో నిర్వహించిన గురువందన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో డిఈఓ రాము,సామాజిక సమరశత రాష్ట్ర కార్యదర్శి అప్పల ప్రసాద్,టీపీయూ స్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు,ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు రాజశేఖర్ నరేందర్ రావు దేవయ్య అశోక్ రావు మహిపాల్ రెడ్డి నాయకులు కృదసు నాగయ్య కుసరి అనిల్ రామకృష్ణ రెడ్డి మ్యానపురి మహేష్ కృదసు నవీన్ కౌన్సిలర్ సాయి కిరణ్ కూతురు శేఖర్ ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వాదించిన రమావత్ రవీంద్ర కుమార్ నాయక్.కేతావత్ బీల్యా నాయక్.

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



డిండి మండల పరిధిలోని ఎండ్లగడ్డ తండా కు చెందిన ముడావత్ భీముడు గారి కూతురు వైష్ణవి –లక్ష్మణ్ ల వివాహం వివిఎస్ గార్డేన్ లో జరుగగా అట్టి కార్యక్రమంలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాదించిన దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్. నేనావత్ కిషన్ నాయక్ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాజినేనివెంకటేశ్వర్ రావు, సర్పంచ్ పోనగంటి కృష్ణయ్య, గిరమోని శ్రీనివాస్, రషీద్ బాహి,గోడుగు వెంకటయ్య, పున్న లింగమయ్య, తిరుపతయ్య,మాజి సర్పంచ్ చంద్రయ్య,హరి నాయక్, జైపాల్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన దళిత విద్యార్థిని హర్షిత



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

కల్వకుర్తి నియోజకవర్గంలో ని తలకొండపల్లి పట్టణానికి చెందిన దళిత విద్యార్థిని పెరుమాండ్ల రాజేందర్ జ్యోతి దంపతుల కూతురు పెరుమాండ్ల హర్షిత నీట్ పరీక్షల లో ఉత్తమ ఫలితాలు సాధించి ఎంబిబిఎస్ సీటును పొందారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల హర్షిత 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇబ్రహీంపట్నంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివారు. ఇంటర్మీడియట్ అనంతరం నీట్ పరీక్షలో 405 మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీట్ పొందారు. రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ లో గల భాస్కర మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు పొందినట్లు తల్లిదండ్రులు రాజేందర్ జ్యోతులు తెలిపారు. దళిత వర్గానికి చెందిన తమ కుటుంబం అంబేద్కర్ చూపిన దారిలో నడిచి నా కూతురు సీటు పొందడం ఆనందం కలిగించిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## రెడ్డిల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణధర్నా ఈ నెల 8 న విజయవంతవానికై పిలుపు..

**-రాయికల్ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చింతల పల్లి గంగారెడ్డి**

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026




రెడ్డి జేఏసీ రెడ్డి ఐక్యవేదిక రెడ్డి జాగృతి రెడ్డి సంఘం తెలంగాణ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8 మంగళవారం రోజున హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్నటువంటి నిరసన దీక్ష కార్యక్రమానికి మండలంలోని రెడ్డి సోదరి సోదరిమణులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయికల్ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చింతలపల్లి గంగారెడ్డి పిలుపునిచ్చినారు. శుక్రవారం రోజున దీక్ష పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినారు రెడ్డి ల డిమాండ్లు అయినటువంటి 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని, రైతు బీమా ను ప్రభుత్వం కొనసాగించాలని గత ప్రభుత్వం రెడ్డి హాస్టల్ కొరకు బుద్వేల్ లో కేటాయించిన 15 ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం క్యాన్సల్ చేసినా అట్టి భూమిని అక్కడనే రెడ్డి బంధువులకు ఇవ్వాలి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను ప్రభుత్వం అన్ని విభాగాలలో అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో నేటి రాజేందర్రెడ్డి ఏలేటి రాజేందర్రెడ్డి, గడ్డం దీపక్ రెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, అంబాల శివకుమార్, గడ్డం గంగారెడ్డి, యుద్ధం సుధీర్ రెడ్డి, కొల్ల కృష్ణారెడ్డి, కురుమ మల్లారెడ్డి, పాతూరి జలపతి రెడ్డి,జిల్లాల చిన్న మల్లారెడ్డి,నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, పాతూరి రమాపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, దమ్మ గంగారెడ్డి,కొయ్యడు మని, కుంభాల సంతోష రెడ్డి, బేటి సత్యం రెడ్డి, బుచ్చిరెడ్డి, గడ్డం జంగారెడ్డి, మంతెన రవీందర్ రెడ్డి దొంగ హరికృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

## రాయికల్ లో రైతు ర్యాలీలో "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారాలి కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలి" బీఆర్ఎస్ నేతల పిలుపు





**-రైతు సమస్యలపై భారీ ర్యాలీ, రైతు సదస్సు రాష్ట్ర నాయకులు హాజరు**

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.
ైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గురువారం రైతు ర్యాలీ, రైతు సదస్సు నిర్వహించారు.
మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గాంధీ విగ్రహం నుంచి మార్కెట్ వరకు పార్టీ జెండాలు, ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

ఈ సందర్భంగా మాజీ మంత్రి రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను సాధించిన కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని పేర్కొన్నారు.
ప్రస్తుత ప్రభుత్వం అరకొర విద్యుత్ సరఫరాతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.
కాళేశ్వరం, ఎస్సారెస్పీ ద్వారా సాగునీటి విషయంలో గత ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు జరిగిందన్నారు.
కన్నెపల్లి పంప్ నుంచి నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో రైతుల నుంచి కోతలు విధిస్తున్నారని ఆరోపించారు.
ట్రక్ షీట్, ధర్మకాంటా తూకాల మధ్య వ్యత్యాసాలను పరిశీలించి, రైతులకు రావాల్సిన మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరారు.

కొబ్బరికాయలు కొట్టడం తప్ప అభివృద్ధి ఏదీ లేదు

జగిత్యాల ఎమ్మెల్యేపై జీవన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వ కార్యక్రమాలకు కొబ్బరికాయలు కొట్టడం తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి ఏముందని ప్రశ్నించారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులే కొనసాగుతున్నాయని ఆరోపించారు. బిల్లులు చెల్లించకపోవడంతో పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు.
బీడీ కార్మికులు, వృద్ధులు తదితరులకు పెన్షన్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.రైతు రాజ్యం రావాలంటే గ్రామీణ ప్రాంత ప్రజలు కులమతాలకు అతీతంగా ఏకమై కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

"మల్లాపూర్ చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి"

మల్లాపూర్ చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.
వెయ్యి రోజులైనా హామీలు అమలు కాలేదుమాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.
కేసీఆర్ హయాంలో రైతులకు రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేసి అండగా నిలిచామని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలోనూ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.
యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎరువుల పంపిణీలో ఆంక్షలు తొలగించాలని డిమాండ్ చేశారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని విమర్శించారు.

"రైతుబీమాను కొనసాగించాలి"

దావ వసంత సురేష్ మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటేనే ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబీమా, రైతుబంధు ద్వారా రైతు కుటుంబాలకు భరోసా కల్పించామని తెలిపారు.
ప్రస్తుత ప్రభుత్వం రైతుభరోసా, రైతుబంధు విషయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు, ఎరువులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.
రాబోయే రోజుల్లో ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై మరింత బలంగా పోరాటం చేస్తామని తెలిపారు.
రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి.. ట్రక్ షీట్, ధర్మకాంటా తూకాల వ్యత్యాసాలను సరిచేసి రైతులకు న్యాయం చేయాలి..
మల్లాపూర్ చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి.. రైతు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు.
ఈ కార్యక్రమ సదస్సుకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి , పట్టణ ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మరణాల నివారణ హైరిస్క్ గర్భిణీలను నిరంతరం పర్యవేక్షించాలి. -జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జి. సుజాత

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. సుజాత అధ్యక్షతన గురువారంన శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన శిశు మరణాల కారణాలను విశ్లేషించి, నివారణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.
సమావేశంలో జిల్లాలో నమోదైన శిశు మరణాలకు దారితీసిన కారణాలు, హైరిస్క్ గర్భిణీల పర్యవేక్షణ, ప్రసవాల నిర్వహణ, నవజాత శిశువుల సంరక్షణ, అత్యవసర రిఫరల్ సేవలపై సమగ్రంగా సమీక్షించారు.
హైరిస్క్ గర్భిణీలను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, గర్భిణీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలని డాక్టర్ జి. సుజాత సూచించారు. ప్రసవ సమయంలో తల్లి, శిశువుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నవజాత శిశువుల్లో అనారోగ్య లక్షణాలను తొలిదశలోనే గుర్తించి, పరిస్థితి తీవ్రతను బట్టి ఆలస్యం లేకుండా ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు సమన్వయంతో పనిచేసి శిశు మరణాల నివారణకు కృషి చేయాలని సూచించారు.ప్రతి శిశు మరణాన్ని చైల్డ్ డెత్ రివ్యూ ద్వారా సమగ్రంగా విశ్లేషించి, మరణానికి దారితీసిన కారణాలను గుర్తించాలని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన సరిదిద్దే చర్యలను వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, డీఐఓ డాక్టర్ నరేంద్ర, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన (నువబీడీసీపీ ), డాక్టర్ ఎన్. రాజేందర్ (నసీడ్ ), పీడియాట్రిషన్ డాక్టర్ గుండేటి అర్జున్, డాక్టర్ రమా పీడియాట్రిషన్ ,గైనకాలజిస్ట్ డాక్టర్ బి. ఉష, ఏ. భాస్కర్ డీడబ్ల్యూ ,మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సతీష్ కుమార్, ,డాక్టర్ శివకుమారి, డాక్టర్ వాహిని, డాక్టర్ సౌజన్య ,హెచ్ ఈ ఓ ఏ .రాజేశం, హెచ్ ఈ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటితో జాజాల ఎస్సీ కాలనీ ప్రజల ఇబ్బందులు మోరి కాలువ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని గ్రామస్తుల డిమాండ్

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

జాజాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగునీటి సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో సరైన మోరి కాలువ లేకపోవడంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చే నీరు రోడ్డుపైకి చేరి నిల్వ అవుతోంది. దీంతో రోడ్లు బురదమయంగా మారడంతో పాటు దుర్వాసన వ్యాపిస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి నెలకొనడంతో చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటం వల్ల పరిసరాల్లో అపరిశుభ్రత పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.
త్వరలో బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్య సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎస్సీ కాలనీలో మురుగునీరు రోడ్డుపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అవసరమైన మోరి కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శికి ప్రజలు విజ్ఞప్తి చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి కాలనీ ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.
జిలకర బాలస్వామి, నాగర్‌కర్నూల్ జిల్లా

## హెచ్ఐవీపై అవగాహనకు వీధి నాటకాల ప్రదర్శన

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ పల్నాడు జిల్లా వారి సహకారం తో స్థానిక క్యాంపు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 04 వ తారీకు ఉదయం 9:00 గంటలకు మార్కెట్ సెంటర్ నందు మిరియాల శ్రీనివాస్ రావు కళాజాత బృందాలతో వీధినాటకముల ద్వారా హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ వీధి నాటకములు ద్వారా హెచ్ ఐ వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ ఐ వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ ఐ వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ ఐ వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గురించి, సుఖవ్యాధులు మరియు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగం గురించి, హెచ్ ఐ వి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి ప్రజలలో అవగాహనా కల్పించారు.సి హెచ్ సి సెంటర్ ఐ సి టి సి కౌన్సిలర్ హనుమంత్ రావు మరియు క్యాంపు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కొండా పవన్ కళ్యాణ్ మరియు ఎమ్ ఇ ఎ వి. శివ క్యాంపు ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## న్యూ టన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



అలుగురాజుపల్లిలోని న్యూ టన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

ప్రత్యేకంగా నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టికొట్టి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. విద్యార్థుల కేరింతలతోకళాశాలప్రాంగణంపండుగవాతావరణాన్నిసంతరించుకుంది.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి జున్నా శ్రీనివాసరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎస్. నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖాసిం, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందుతుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.



## 'ప్రజా చేరువ' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి యనమల మదన్మోహన్

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

సెప్టెంబర్ 5వ తేదీన అనగా శనివారం ఉదయం:10:00 గంటలకు రాయచోటి నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చే 'ప్రజా చేరువ' కార్యక్రమం నిర్వహించబడుతుంది.

ఈ సందర్భంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు, అధికారులతో క్రింద తెలిపిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

కావున లక్కిరెడ్డిపల్లి మండలంలోని క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జిలు, బూతు ఇన్చార్జులు, గ్రామ అధ్యక్షులు,కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని పై కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా మనవి అని లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి





ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

అన్నమయ్య జిల్లా రాయచోటి లక్కిరెడ్డిపల్లె రింగ్ రోడ్డు దగ్గర గొల్లపల్లె లో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీకృష్ణుడి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీకృష్ణుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ లి, శ్రీకృష్ణుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరు వాడ కృష్ణ అష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

లక్కిరెడ్డిపల్లి మండల పరిసర ప్రాంతాలలో శ్రీ కృష్ణ దేవాలయాలనందు పల్లెల్లో ఇళ్ళవద్ద వారి వారి చిన్న పిల్లలను శ్రీకృష్ణుని వేషధారణ వేసి ఫోటోలు తీసుకుంటూ వారి బుడిబుడి అడుగులను ఇంటిలోకి వేయించుకున్నారు అలాగే దేవాలయాల నందు ప్రసాదాలను, పంచి పెట్టి అన్నదానాలు చేశారు చిన్నపిల్లలు మరియు భక్తులు దేవాలయాలకు వెళ్లి శ్రీకృష్ణుని దర్శించుకుని పూజలు నిర్వహించారు పెద్దవారు పిల్లలకు కృష్ణునుని గురించి కథలు వివరించారు





## దేవాలయాల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీవాణి ట్రస్టు ద్వారా మాచర్ల నియోజకవర్గంలో వివిధ దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ ఏపీ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది..! వాటి వివరాలు... 1)రెంటచింతల మండలం, మంచికల్లు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నిర్మాణాలకు నిధులు - రూ. 40 లక్షలు, (2) మాచర్ల మండలం, పశువేముల గ్రామంలో శ్రీ సంతు సేవాలాల్ స్వామి వారి దేవాలయం నిర్మాణానికి నిధులు - రూ. 40 లక్షలు, (3) వెల్దుర్తి మండలం, బోదిలవీడు గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం నిర్మాణానికి నిధులు - రూ. 40 లక్షలు, (4). వెల్దుర్తి మండలంలోని, పట్లవీడు గ్రామంలో శ్రీ రామాలయం నిర్మాణానికి నిధులు - రూ. 40 లక్షలు , మొత్తం = రూ. 1 కోటి, 60 లక్షలు నిధులు మంజూరు చేస్తూ.. శుక్రవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది..!

## ఉదయం ఒక పార్టీ.. రాత్రి మరో పార్టీ.. ఈ ద్వంద్వ రాజకీయాలపై అధిష్టానం దృష్టి సారించాలి.

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026





గూడూరు నియోజకవర్గంలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా కొందరి రాజకీయ వ్యవహారశైలి కనిపించడం బాధాకరం. చిల్లకూరు మండలం మోమిడి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ ఎస్ఈసీ సభ్యులు వేమారెడ్డి కుమార్ స్వామి రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తో కలిసి టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొనడం,

శంకుస్థాపనకార్యక్రమాలకు హాజరు కావడం వంటి విషయాలుకార్యకర్తల్లోచర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు ఇతర పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, మరోవైపు వైఎస్సార్‌సీపీలో కొనసాగుతూ కీలక హోదాలో చలామణి కావడం ఎంతవరకు సమంజసం? ముఖ్యంగా గతంలో టీడీపీలోకి వెళ్లి తిరిగి వైఎస్సార్‌సీపీలోకి వచ్చిన వారికి మళ్లీ ప్రాధాన్యత ఇవ్వడం, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తల్లోతీవ్రఅసంతృప్తికి కారణమవుతోంది.పార్టీ మారడం వ్యక్తిగత నిర్ణయం కావచ్చు.. కానీ రెండు పార్టీలకార్యక్రమాల్లోఒకేసారి కనిపిస్తూ రాజకీయ ప్రయోజనాలు పొందడం మాత్రం కార్యకర్తల విశ్వాసాన్నిదెబ్బతీసే అంశం.ఇలాంటి వ్యవహారాలపై వైఎస్సార్‌సీపీ అధిష్టానం వాస్తవాలను పరిశీలించి, పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.ఇది ఎవరి మీద వ్యక్తిగత వ్యతిరేకత కాదు, పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ఒక వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆవేదన.ఈ విషయాని అందరూగమనించవలసిన వసరం ఉంది.

## ద్వారకా తిరుమలలో రీ-సర్వే గ్రామసభ - రైతులకు అవగాహన



ద్వారకాతిరుమలలో రీ-సర్వే పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు.



ద్వారకాతిరుమలలో ఆంధ్రప్రదేశ్ రీ- సర్వే ప్రాజెక్టుపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ, సర్వే అధికారులు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

భూముల రీ-సర్వే ప్రక్రియలో భాగంగా ద్వారకాతిరుమల గ్రామంలో మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. భూ రికార్డుల ప్రక్షాళన, హద్దుల నిర్ధారణ, రీ-సర్వే వివరాల నమోదు తదితర అంశాలపై గ్రామస్తులకు, రైతులకు అధికారులు అవగాహన కల్పించారు.

రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను మరింత పారదర్శకంగా రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.గ్రామస్థులు తమ భూముల వివరాలను పరిశీలించుకోవాలని, తేడాలు, అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రీ-సర్వే పూర్తయితే భూముల సరిహద్దులు, విస్తీర్ణం, హక్కులకు సంబంధించిన వివరాలు మరింత స్పష్టతతో అందుబాటులోకి వస్తాయని, వచ్చిన అభ్యంతరాలనునిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు.ఈ గ్రామసభలో మండల రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు, అక్టోబర్ 2 నాటికి అర్హులకు పెన్షన్లు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం,ఉ ఎమ్మెల్యే చంటి

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శు క్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు సామాజిక భద్రతాగా పెన్షన్లు మంజూరు చేయాలని కోరగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఏలూరు జిల్లా : ఏలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం : ది డెస్క్ :అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అక్టోబర్ 2 నాటికి అర్హులకు పెన్షన్లు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం ఉ ఎమ్మెల్యే చంటి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయాలని కోరగా, అర్హులైన ప్రతిఒక్కరికీపెన్షన్ అందేలాచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అక్టోబర్ 2 నాటికి అర్హులందరికీ సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు.

అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు.

అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

### పశు వైద్యశాలకు కేబినెట్ ఆమోదం పై హర్షం

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026





విజయపురిసౌత్:మాచర్లమండలంలో అచ్చమ్మకుంట తండా గ్రామంలో పశు వైద్యశాల ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో అచ్చమ్మకుంట తండాతో పాటు పరిసర గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.శుక్రవారం కూటమి నేతలతో పాటు రైతులు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

అచ్చమ్మకుంట తండా మరియు పరిసర గ్రామాల్లో వేలాది పశువులు ఉన్నాయని,పశువులకు చిన్నపాటి అనారోగ్యం వచ్చినా సుమారు 25 కిలోమీటర్ల దూరం తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొందని గ్రామ ప్రజలు తెలిపారు.తమ జీవనోపాధిని, పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పశువైద్యశాలను మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.పాడి పరిశ్రమ అభివృద్ధి, పశుపోషణ సంక్షేమానికిఈపశవైద్యశాలఎంతోదోహదపడుతుంద ని,పశువైద్యశాల ఏర్పాటుకు నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యులు లావు కృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి చేసిన కృషి ఎనలేనిదని గ్రామ ప్రజలు కొనియాడారు. తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పశు వైద్యశాల ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.ధారు నాయక్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన కృషి ఫలితంగానే తమ చిరకాల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ గ్రామ ప్రజల జీవనస్థితిగతులను అర్థం చేసుకుని పశువైద్యశాలను మంజూరు చేయడం పశుసంపద అభివృద్ధికి గొప్ప వరమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తమ ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందలేదని,సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ఫలాలను కూడా ప్రత్యక్షంగా అనుభవిస్తున్నామని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## చింతలపూడి సర్కిల్ పోలీస్ సిబ్బందికి సి.పి.ఆర్ (CPR) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026



ఏలూరు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలొ ప్రిన్సిపల్ ఏ. ప్రియాంక, పోలీసులకు సిపిఆర్ ఎలా చేయాలి, స్పృహ కోల్పోయిన వ్యక్తిని గోల్డెన్ అవర్ లో ఎలా రక్షించవచ్చు అనే అంశంపై ప్రత్యక్ష ప్రదర్శన (Demonstration) ద్వారా అందరికీ అర్థమయ్యే రీతిలొ వివరించారు,

ఈ కార్యక్రమంలొ జంగారెడ్డిగూడెం డీఎస్పీ వెంకటేశ్వర్లు, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, ఎస్సై సతీష్ కుమార్, ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రమాదాల సమయంలొ పోలీసులే మొదట స్పందించే వారు కాబట్టి ఇలాంటి CPR శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని డీఎస్పీ అభిప్రాయపడ్డారు.

# కుబీర్ లో కన్నుల పండుగగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన వారోత్సవాలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

కుబీర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన వారోత్సవాలు కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిందని, సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం పాటిస్తూ తెలంగాణలో ప్రజా పాలన విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు.



వెయ్యి రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన వివరించారు. గృహ జ్యోతి కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు దాదాపు 12,161 కోట్ల బస్సు చార్జీల ఆదా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కింద రైతు సంక్షేమం కోసం 1 కోటి 72 లక్షల కోట్ల వ్యయం, రైతు భరోసా కింద 36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించామన్నారు. తొలివిడత 4,50,000 ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల సాయం, 3 కోట్ల 38 లక్షల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ, 15 లక్షల 46 వేల కొత్త రేషన్ కార్డుల జారీ, 22 లక్షలకు పైగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం కింద 720 కోట్ల నిధుల కేటాయింపు, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 72,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, 7437 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని బీజేపీ నాయకులు చెబుతున్నారని, కానీ ఇప్పటివరకు కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో సుమారు 200 కోట్ల నిధులను విడుదల చేశారని అన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కావాలనే హైకోర్టులో స్టే తీసుకొచ్చి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూశారని, అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లాయర్లతో మాట్లాడి పేద, బడుగు బలహీన వర్గాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించి హైకోర్టులో స్టే ఎత్తివేసేలా చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉండి బాలికల వసతిగృహంలో లయన్స్ సేవలు - పౌష్టికాహార కిట్ల పంపిణీ

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

లయన్స్ అంతర్జాతీయ 3వ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన వేగేశ్న విజయ్ కుమార్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా గవర్నర్ డాక్టర్ సుబ్బారావు పిలుపు మేరకు ఒకే జిల్లా – ఒకే కార్యక్రమం లో భాగంగా ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెదపేట ప్రభుత్వ బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. వసతిగృహంలో క్లబ్ కార్యదర్శి రుద్రరాజు నరసరాజు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ఉపాధ్యక్ష అభ్యర్థిగా, భారతదేశ 5వ ప్రతినిధిగా, దక్షిణ భారత తొలి నాయకుడిగా ఎదిగిన విజయ్ కుమార్ రాజు మన




ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణమన్నారు. కోశాధికారి రూత్ కళ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని క్లబ్ లలో ఏకకాలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బాలికల్లో పౌష్టికాహార లోపం నివారణకే కిట్ల పంపిణీ చేపట్టామని, బాలికల విద్య, ఆరోగ్యానికి లయన్స్ క్లబ్ అండగా ఉంటుందన్నారు.



అనంతరం వసతిగృహ ఆవరణలో కొబ్బరిమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ సత్తి బ్రహ్మారెడ్డి, సభ్యులు బివిఆర్ కే సుబ్బరాజు, కాగిత మహంకాళి, నంబూరి కాశీ విశ్వేశ్వరరావు, ముదునూరి విజయ, ముదునూరి కృష్ణంరాజు, వార్డెన్ చిత్రకుమారి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మావుళ్లమ్మ సన్నిధిలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు  భక్తులకు చీర, రవిక, లడ్డూ ప్రసాదం పంపిణీ



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

భీమవరం పట్టణ ప్రజల ఇలవేల్పు, ఆరాధ్యదైవమైన శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో చీర, రవికతో పాటు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి :

శ్రీ వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సౌభాగ్యం, సంతానం, శుభసంపదలు



కలగాలని దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో భక్తుల కుటుంబాలు సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.సామూహిక ప్రార్థన మహాదీపం వంటిది :ఒక్కొక్కరి ప్రార్థన ఒక దీపం అయితే.. వేలాది మంది భక్తులు కలిసి చేసే సామూహిక ప్రార్థన మహాదీపంలా వెలిగి సమాజానికి శుభాన్ని ప్రసాదిస్తుందని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయ చైర్మన్ బొండాడ నాగభూషణం, ధర్మకర్తల మండలి సభ్యులు పేర్కొన్నారు. శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, సౌభాగ్యం నిండాలని ఆకాంక్షించారు.

దాతల సహకారం :ఈ విశేష వరలక్ష్మీ వ్రత కార్యక్రమానికి భక్తులు, దాతలు విశేషంగా సహకరించారు. శ్రీ అమ్మవారు పుట్టింటి వ్యవహారంలో భాగంగా మెంటే వారి కుటుంబీకులు చీర, రవికలను బహూకరించారు. భీమవరం పట్టణ ప్రముఖులు, పలువురు దాతలు బియ్యం, కొబ్బరికాయలు,



అరటిపండ్లు తదితర పూజా సామగ్రిని సమకూర్చారు. దాతల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు తెలిపారు.

సహకరించిన వారికి అభినందనలు :

కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన దేవస్థానం ధర్మకర్తల మండలి, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది, భక్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సేవకులకు అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.పాల్గొన్నవారు :కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయ చైర్మన్ బొండాడ నాగభూషణం, ధర్మకర్తలు రామాయణం శ్రీనివాస్, వుదిసి మీనాక్షి, అతికెల ఆంజనేయ ప్రసాద్, గుసిడి నాగశిరీష, కారెంపూడి ఆదిలక్ష్మి, అరసవల్లి బాల సుబ్రహ్మణ్యం, మల్లువలస లక్ష్మి నిర్మల, గొంతిన రమణ, యండ సత్యవతి, ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజు, పాపోలు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం వెలమపేటలో ఘనంగా శ్రావణ శుక్రవారం వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని గణపవరం వెలమపేటలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఉంగుటూరు నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ కన్వీనర్ సూరెడ్డి శ్రీనివాసరావు, మరియు కళ్యాణ్ రాము అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ సూరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్రతంలో పాల్గొన్న సుమారు 100 మంది భక్తులకు లక్ష రూపాయల విలువైన పూజ సామాగ్రిని అందించామని, తెలిపారు ఉంగుటూరు నియోజకవర్గం మరియు గ్రామంలో ఉన్న ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో ఈ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించినట్లు



తెలిపారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు బొడె రామచంద్ర యాదవ్ ఆలోచనలతో సనాతన ధర్మాన్ని, మన సంప్రదాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ ఆడపడుచు మాట్లాడుతూ వ్రతంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి మంచి



కార్యక్రమం నిర్వహించిన కన్వీనర్ కు గణపవరం ఆడపడుచులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ పీఏసీ సభ్యుడు పంది రాంబాబు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నల్లజర్ల నాగ వెంకట రామారావు, టీఎస్ఎం కుమార్, గ్రామ పెద్దలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చెంగిస్ ఖాన్ పేటలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

యడ్లపాడు:శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని యడ్లపాడు మండలం చెంగిస్ ఖాన్ పేట గ్రామంలో వెలసిన శ్రీ నవనీత బాలకృష్ణస్వామి (వెన్నముద్దల గోపాలకృష్ణస్వామి) దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలు ,సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని శ్రీకృష్ణుడిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.అంతకుముందు ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు కొసనా ఆంజనేయులు, బసెల



సత్యనారాయణ, అంబటి బ్రహ్మం, బసెల కృష్ణమూర్తి, చాటరాజుపల్లి శ్రీనివాసరావు, గుమస్తా శ్రీనివాసరావు, ఆదిత్య తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# కిడ్నీ బాధితురాలి వైద్య ఖర్చులకు రూ.25,122/- నగదు సాయం



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణానికి చెందిన షేక్ షఫీ కుమార్తె షబీనా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనంతరం నిరంతరం మందులు, వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి వస్తోంది. ఇందుకు ప్రతి నెలా వేలాది రూపాయలు ఖర్చవుతుండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సామాజికవేత్త, అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ స్పందించారు.

షబీనా వైద్య ఖర్చులకు తన వంతు సహాయం అందించడంతో పాటు, వాట్సాప్ గ్రూప్ ద్వారా పలువురి సహకారంతో రూ.25,122/- నగదును సేకరించారు. అనంతరం గుంటూరులో చికిత్స పొందుతున్న షబీనాను పరామర్శించి, ఆమె తండ్రి షేక్ షఫీకి ఆ నగదును అందజేశారు.

ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ, షబీనా వైద్య చికిత్సకు స్పందించి విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించిన సహాయం షబీనా వైద్య ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆమె త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ధైర్యంగా జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

చిలకలూరిపేట: స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సరైన మార్గనిర్దేశం, సమష్టి కృషి (టీమ్ వర్క్) ఉంటే విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం నుండి క్రమశిక్షణ, ఏకాగ్రతను అలవర్చుకోవాలని విద్యార్థులకు



సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భైంసా మండలం పాంగ్రిలో వీఓ భవన భూమి పూజ



ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

భైంసా మండలం పాంగ్రి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న వీఓ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు జరిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఆకాష్, ఏఎంసీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పాటిల్ హాజరై భూమి పూజ చేశారు. వారితో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వీఓ, మహిళా సంఘం అధ్యక్షులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఆకాష్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో భాగంగా వీఓ భవన నిర్మాణం ఎంతో అవసరమని, గ్రామంలో మహిళా సంఘాల సమావేశాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు.

ఏఎంసీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పాటిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, పాంగ్రి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

# నాగార్జునసాగర్ విజయపురి సౌత్ ఏ పి ర్ జె సి లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

విజయపురి సౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాలురు)లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులు శ్రీకృష్ణుని భక్తి గీతాలు, ప్రార్థనలతో వేడుకలను ప్రారంభించారు.

అనంతరం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేలా సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టేందుకు పోటీపడడంతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.

శ్రీకృష్ణుని బాల్య లీలలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల





ప్రధాన ఉద్దేశ్యమని ప్రిన్సిపాల్ తెలిపారు.

## అమలుచేయలేని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది.





పద్మారావునగర్ బీ ఆర్ ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్.

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్,4. అమలుచేయలేని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని పద్మారావునగర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. బీ ఆర్ ఎస్ పోరుబాట కార్యక్రమంలోభాగంగాడివిజన్అధ్యక్షుడువెంకటేశనరాజు,పార్టీ శ్రేణులతో కలసి పద్మారావునగర్ ఎన్ టి ఆర్ కూడలి వద్ద వంట వార్పు కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టి నిరసన ప్రదర్శన నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ....అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని అన్నారు.ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డును ప్రదర్శించారు.

## కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల వైఫల్యాలను నిరసిస్తూ తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు శుక్రవారం పద్మారావు నగర్ చౌరస్తాలో BRS పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో వంట వార్పు కార్యక్రమం





ట్రైనెట్ న్యూస్ 04 ఆగస్ట్ 2026

కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల వైఫల్యాలను నిరసిస్తూ తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు శుక్రవారం పద్మారావు నగర్ చౌరస్తాలో BRS పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో వంట వార్పు కార్యక్రమం నిర్వహించరు.. అధికారం లో కి రాక ముందు కల్ల బొల్లి మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన తర్వాత హామీలన్నింటినీ తుంగలో తొక్కారని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన విమర్శించారు.. మహిళకు 2500 నగదు, కల్యాణ లక్ష్మి పథకం అమలు తో పాటు తులం బంగారం, మహిళలకు స్కూటీలో ఇస్తామని హామీ ఇచ్చారని పార్టీ అధికారం లోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు.. నిరసన కార్యక్రమాలు భాగంగా రేపు శనివారం ఎస్పీ కాలేజ్ ప్రాంగణం నుంచి ఫీజ్ రీయింబర్స్మెంట్ అమలు చేయని కారణంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తామని కార్యక్రమంలో mla తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొంటారని పవన్ కుమార్ తెలిపారు.. వంట వార్పు కార్యక్రమం లో ఏసూరి మహేష్, డివిజన్ అధ్యక్షులు రాజు, వెంకట రమణ, శ్రీకాంత్ రెడ్డి, కౌసల్య, అమృత,అనిత, నాగలక్ష్మి, లక్ష్మి దుర్గా కుశాల్ అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, లంబూ శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు....

## నిరుద్యోగ విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదిన వేడుకలు





హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4:

మూషిరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదిన వేడుకలు శుక్రవారం సిటీ సెంట్రల్ లైబ్రరీలో ఘనంగా నిర్వహించారు. కవి, వ్యాసకర్త, సమీక్షకులు, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మిద్దె సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను అందించడం అభినందనీయమన్నారు . ముఠా గోపాల్ ముషీరాబాద్ నియోజకవర్గంలో మచ్చ లేని నాయకుడిగా పేరు ప్రఖ్యాతిని సంపాదించుకున్నారని తెలిపారు. ముషీరాబాద్ ప్రజల అండ ముఠా గోపాల్ కు ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

యువత విద్యా రంగంలో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు . కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, సీనియర్ నాయకులు ముఠా నరేష్, శ్రీనివాస్ గుప్తా, సత్యనారాయణ, ప్రేమ్, జాగీర్, రవి శంకర్ గుప్తా, కుమారస్వామి, సంతోష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఉస్మానియా యూనివర్సిటీ





హైదారాబాద్, తార్నాక, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 4:

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యాదవ కార్పొరేషన్ చైర్మన్ జగదీష్ యాదవ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమంలో అతిథులు, విద్యార్థి సంఘాల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు తన జీవితంలో ధర్మాన్ని, న్యాయాన్ని, సమాజ శ్రేయస్సును బోధించారని పేర్కొన్నారు.

కృష్ణ తత్వం నుంచి నేటి యువత నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ధర్మబద్ధమైన విలువలను పెంపొందిస్తూ, అందరూ కలలు కంటున్న సామాజిక తెలంగాణ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, మహేష్ గౌడ్, చేరాల వంశీ, సైదులు యాదవ్, మానవతా రాయ్, వేణు తో పాటు పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 4:

కృష్ణాష్టమి మహా పర్వదినం పురస్కరించుకుని సామర్లకోట పెద్దాపురం రోడ్డు విగ్నేశ్వర థియేటర్ సమీపనగల శ్రీ రాధా సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప,జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే చినరాజప్ప కి ఆలయ కమిటీ నాయకులు సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వామివారిని ఎమ్మెల్యే చినరాజప్ప,రంగనాగ్ లు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చినరాజప్ప నుదుశ్శాలువ, పూలదండలు వేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ




సభ్యులు మార్ల రాంబాబు,నమ్మి శ్రీనివాస్,రాజాన తాతారావు,రాజానా శివ,నమ్మి అప్పన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 4:

కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1000 రోజుల పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాచారం, హెచ్ఎంటి నగర్ డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో యూకే సినీప్లెక్స్ వద్ద రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై రోడ్డుపై వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ



ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు.ఒకవైపు హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల నివాసాలను కూల్చివేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు 22–ఎ నిషేధిత జాబితా పేరుతో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఇళ్లను సైతం నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్న శ్రీ మర్రి పురురవ రెడ్డి గారు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 4:

శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని, స్థానిక బీజేపీ నాయకులు మంచాల గోపి గారు మొండా మార్కెట్ రోడ్డులో ఉన్న సాయిబాబా దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో రాష్ట్ర బీజేపీ యువ నాయకులు శ్రీ మర్రి పురురవ రెడ్డి గారు పాల్గొన్నారు.

ముందుగా శ్రీ మర్రి పురురవ రెడ్డి గారు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా మంచాల గోపి గారు, అంజిరెడ్డి గారు శ్రీ మర్రి పురురవ రెడ్డి గారికి శ్రీకృష్ణుడు, శ్రీ సాయిబాబా తీర్థప్రసాదాలను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి గారు, శ్రీ గణేష్ గారు, చంద్రపాల్ రెడ్డి, బి. వికాస్, కె. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగించబడదు.. ఓటర్లకు భరోసా కల్పించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి..

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4 :

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా తొలగించబడదని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తార్నాక, లాలాపేట్ హియరింగ్ కేంద్రాలను శుక్రవారం జీహెచ్ఎంసి అదనపు కమిషనర్ (ఎన్నికలు) సంతోష్ తో కలిసి ఆయన సందర్శించి ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్ కు హాజరైన ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లు, బిఎల్ఓ సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓ లకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అన్ మ్యాపింగ్ , అనోమలిస్ కు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ఆధారాలు, డాక్యుమెంట్ ను సక్రమంగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఓటర్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా హియరింగ్స్ నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం చేపడుతున్న ప్రక్రియ ఏ ఎస్ ఎస్ డి (అబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ అండ్ డూప్లికేట్) ఓటర్ల వివరాల పునఃపరిశీలనలో భాగమని అధికారులు



తెలిపారు.

**ఫారం - 6, 7, 8 ద్వారా దరఖాస్తులకు అవకాశం.**

ఓటరు నమోదు, వివరాల్లో మార్పులు, తొలగింపు లేదా ఇతర సవరణల కోసం ఫారం–6, ఫారం–7, ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఓటర్లు తమ క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ను సంబంధిత పోలింగ్ కేంద్రాలు, హెల్ప్‌డెస్క్‌లు, ఈఆర్ఓ కార్యాలయంలో సమర్పించవచ్చని సూచించారు. ఓటర్లలో విస్తృత అవగాహన కల్పించేందుకు 70 – సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తొలి దశలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో, రెండో దశలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఏ ఎస్ ఎస్ డి, అన్ మ్యాపింగ్ , అనోమలిస్, క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ను, వివిధ ఫారాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ ఎంఎన్ఆర్ జ్యోతి, ఏఈఆర్ఓ ఎస్ అండ్ డిసి, సుధీర్ సింగ్, అదనపు ఏఈఆర్ఓ నాగమణి, బిఎల్ఓ లు, బిఎల్ఓ సూపర్‌వైజర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు

హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 4 :

హైదరాబాద్ నగర తొలి మేయర్, పత్రికా సంపాదకుడు, సంఘ సంస్కర్త కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు శుక్రవారం సికింద్రాబాద్ న్యూ బోయిగూడలోని ముదిరాజ్ భవన్ ఘనంగా నిర్వహించారు. కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు జి దివాకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఉత్సవాలకుముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడువి.హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి ముదిరాజ్ జీవిత



చరిత్ర పుస్తకాలను విడుదల చేశారు. అణగారిన వర్గాల ప్రజల కోసం ఎంతో సేవ చేసిన కొరివి కృష్ణస్వామి అందరికీ ఆదర్శనీయుడని వారన్నారు.

ఈ సందర్భంగా ఇటీవల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన ఉమారాణి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిటీ చైర్మన్ అంజమ్మ ను అతిథులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారులు దినకర్ బాబు, జగన్మోహన్, ముదిరాజ్ మహాసభ నాయకులు కృష్ణమూర్తి, మన్మోహన్, చెన్నయ్య, శారద, సురేందర్ వెంకట్రావు, మంద శ్రీనివాస్, ఆంజనేయులు, నీలం శ్రీనివాస్, ప్రకాష్, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి–ఎన్ఆర్ఐ శశి యాదవ్

**--కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో శ్రీకృష్ణ ఆలయాల సందర్శన**
**--భారీ ర్యాలీతో పలు గ్రామాల్లో పర్యటన..**
**--పూలవర్షంతో ఘన స్వాగతం**
**--ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో విజేతలకు బహుమతుల అందజేత**

ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 4 :

శ్రీకృష్ణుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలనిఎన్ఆర్ఐశశియాదవ్ఆకాంక్షించారు.కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కొలువుదీరిన శ్రీకృష్ణ ఆలయాలను ఎన్ఆర్ఐ శశి యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధర్మవరం,పేరవరం,ఏలేశ్వరం,



పెద శంకర్లపూడి,రౌతుపాలెం,గజ్జనపూడి, పోతులూరు,వాకపల్లి,శంఖవరం,కత్తిపూడి తదితర గ్రామాల్లోని శ్రీకృష్ణ ఆలయాలను దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.శశి యాదవ్ పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల్లో భక్తులు,యువత,ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.భారీగా కార్లు,ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించగా,పలు గ్రామాల్లో పూలవర్షంకురిపిస్తూఘనంగాస్వాగతంపలికారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఆలయాల వద్ద



భక్తుల సందడి నెలకొంది.ఆయా గ్రామాల్లోని శ్రీకృష్ణ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన శశి యాదవ్..ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో విజేతలకు అందించేందుకు బహుమతులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందంగాఉందనిశశియాదవ్‌పేర్కొన్నారు.

శ్రీకృష్ణుడి ఆశీస్సులతోప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరూసుఖసంతోషాలతో,శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమిని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న దైవ కార్యక్రమాల్లో భాగంగా తెలుగు మహిళా జాగృతి వ్యవస్థాపకురాలు డా. అనూష యాదవ్

కాకినాడ జిల్లా తుని: ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 4 :

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కాకినాడ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న దైవ కార్యక్రమాల్లో భాగంగా తెలుగు మహిళా జాగృతి వ్యవస్థాపకురాలు డా. అనూష యాదవ్ తుని నియోజకవర్గంలోని ఎన్.ఎస్. వెంకటనగరం, తొండంగి గ్రామాల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి



శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం నియోజకవర్గంలో జరిగిన కృష్ణాష్టమి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం డా. అనూష యాదవ్ తుని నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో జరిగిన దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



## ఘనంగా కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 4 :**

హైదరాబాద్ నగర తొలి మేయర్, పత్రికా సంపాదకుడు, సంఘ సంస్కర్త కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు శుక్రవారం సికింద్రాబాద్ న్యూ బోయిగూడలోని ముదిరాజ్ భవన్ ఘనంగా నిర్వహించారు. కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు జి దివాకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఉత్సవాలకు
ముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడు వి. హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి ముదిరాజ్ జీవిత చరిత్ర పుస్తకాలను విడుదల చేశారు. అణగారిన వర్గాల ప్రజల కోసం ఎంతో సేవ చేసిన కొరివి కృష్ణస్వామి అందరికీ ఆదర్శనీయుడని వారన్నారు.
ఈ సందర్భంగా ఇటీవల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్



మేయర్ గా ఎన్నికైన ఉమారాణి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిటీ చైర్మన్ అంజమ్మ ను అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారులు దినకర్ బాబు, జగన్మోహన్, ముదిరాజ్ మహాసభ నాయకులు కృష్ణమూర్తి, మన్మోహన్, చెన్నయ్య, శారద, సురేందర్ వెంకట్రావు, మంద శ్రీనివాస్, ఆంజనేయులు, నీలం శ్రీనివాస్, ప్రకాష్, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## అలరించిన 'పాటల పూదోట' సినీ సంగీత విభావరి




**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4:**

శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'పాటల పూదోట' పేరుతో సినీ సంగీత విభావరి శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా మారుతి కళా వేదికలో నిర్వహించారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షుడు జి. కృష్ణ నిర్వహణలో గాయనీ గాయకులుప్రముఖ గాయని సాయి పవని, వెంకీ, ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, సరస్వతి, రమణ, ఏడుకొండలు, సుబ్బిరెడ్డి, ఆనంద్ తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## శ్రీ పోతన భాగవత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4:**

శ్రీ పోతన భాగవత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా "సతులారా చూడరే శ్రావణ బహుళాష్టమి" పేరుతో భక్తి సంగీత విభావరి త్యాగరాయ గానసభలోని కళా వెంకట దీక్షితులు కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు లక్ష్మి ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి.

## శ్రీకృష్ణ భక్తి సంగీత, కవితా మకరందం

**హైదరాబాద్, చిక్కడపల్లి , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4:**

మోహన్ ట్రస్ట్ సమర్పణలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆధ్వర్యంలో "భగవద్గీత పారాయణోత్సవం" శ్రీత్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా
"శ్రీకృష్ణ భక్తి సంగీత, కవితా మకరందం" పేరుట ప్రముఖ గాయనీ , గాయకులు ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి.




## భక్తిశ్రద్ధలతో ఘనంగా
## మహిళలచే సామూహిక ఉచిత శ్రావణి వరలక్ష్మీ వ్రతాలు





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4:**

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, తొలి తిరుపతిలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానం నందు శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం సుమారు 2,000 మంది మహిళలచే సామూహిక ఉచిత శ్రావణి వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక వ్రతాలకు అవసరమైన పూజా సామగ్రిని దేవస్థానం ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం సుమారు 2,000 మంది భక్తులకు దేవస్థానం తరఫున ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు వేద మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు వంకా మహేష్, లక్కరాజు రామకృష్ణ, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.
శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు







## భారతీయ సాంప్రదాయ కళలను భావితరాలకు అందించాలి













**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 4 :** భారతీయ సాంప్రదాయ కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు రమణారావు అన్నారు. శివ పార్వతి నాట్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రభుత్వ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో 'మంజీరనాదం' పేరిట సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమణారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
భారతీయనృత్య,కళా సంస్కృతినిప్రోత్సహించడంతో పాటు కళాకారులను ఒకేవేదికపైకితీసుకురావడం అభినందనీయమన్నారు.
తమ పిల్లలను కళా రంగంలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. సభకు ముందు శివ పార్వతి నాట్య అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ చెట్టి నాగ శేఖర్ నిర్వహణలో కళాకారులు ప్రదర్శించినపలునృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డా. ఆర్. ప్రసన్న రాణి, దేదీప్య రావు, హరినాథ్ రెడ్డి, సత్య మాస్టర్, డా. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేవీకే ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 'సద్గురు పురస్కారోత్సవం'
## శ్రీకృష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4:**

శ్రీకృష్ణాష్టమి,ఉపాధ్యాయదినోత్సవాన్నిపురస్కరించుకుని KVK Fine Arts & Melodies (Cultural Organisation) ఆధ్వర్యంలో సంగీత, సాహిత్య, నృత్య, సాంస్కృతిక రంగాలకు చెందిన ఉపాధ్యాయులనుగౌరవిస్తూ'సద్గురుపురస్కారోత్సవం' నిర్వహించారు, శుక్రవారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు హైదరాబాద్ నాంపల్లిలోని ఎస్పీఆర్ తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ ఆడిటోరియంలో కార్యక్రమం జరిగింది.
ఈ వేడుకకు తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా గరుడవేగ ఇంటర్నేషనల్ కొరియర్--నెక్స్లెన్ లాజిస్టిక్స్ సీఈఓ లక్కవరపు సతీష్, సీఎఫ్ఓ శ్రీనాథ్ రెడ్డి పాల్గొనారు. కళాపత్రిక చీఫ్ ఎడిటర్ డా. ఎస్.కె. మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించగా, ప్రముఖ గాయకుడు, కెనరా బ్యాంక్ రిటైర్డ్ డీఎం యల్లాప్రగడ అమరేశ్వరరావు పాలుపంచుకున్నారు. ఉపాధ్యాయదినోత్సవంసందర్భంగాబి.వి.ఎస్.ఆర్.




ఎస్. శర్మ, డా. అన్నదానం వి. సుబ్రహ్మణ్యం, రమా బండారు, శిష్ట మంజుల తదితరులను ప్రత్యేకంగా సత్కరించారు. ప్రత్యేక ఆహ్వానితులు, సలహాదారులుగా డా. వంశీ రామరాజు, చెన్రోలు శశిబాల, మహమ్మద్ షబ్బుద్దీన్ హాజరయ్యారు. ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి, కొరియోగ్రాఫర్, నృత్య గురువు పి. జ్వాలాముఖి దేవి పర్యవేక్షణలో శ్రీకృష్ణ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కేవీకే ఫైన్ ఆర్ట్స్ అండ్ మెలోడీస్ అధ్యక్షుడు కుప్ప వెంకట కృష్ణమోహన్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కళాభిమానులు, సంగీత--నృత్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగింపు పలికారు

## అంబర్ పేట్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 4:**

శ్రీమహావిష్ణువు అవతారాల్లో శ్రీకృష్ణుడి అవతారం అత్యంత విశిష్టమైనది. అధర్మాన్ని అంతం చేసి ధర్మాన్ని స్థాపించేందుకు భగవంతుడు శ్రీకృష్ణుడిగా అవతరించిన పవిత్రమైన రోజునే



శ్రీకృష్ణజన్మాష్టమిగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు.
భక్తులు ఉపవాసాలతో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు . తల్లిదండ్రులు తమ చిన్నారులను శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో అలంకరించడం పండుగకు మరింత శోభను తీసుకొచ్చారు. కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీకృష్ణుడి బాల్య లీలలను గుర్తుచేసుకుంటూ



యువత, చిన్నారులు ఉత్సాహంగా ఉట్టి కార్యక్రమాల్లో
పాల్గొన్నారు. వలుప్రాంతాల్లోసాంస్కృతిక కోలాటాలు,నృత్యప్రదర్శనలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు కేవలం భక్తులకు ఆరాధ్యదైవం మాత్రమే కాకుండా, మానవాళికి మార్గదర్శకుడని ఉజ్జల సంస్థ అధ్యక్షురాలు ఎం. లక్ష్మీ అన్నారు. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీత బోధనలు నేటికీ ప్రపంచానికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. ధర్మాన్ని కాపాడేవారిని ధర్మమే కాపాడుతుందనే సందేశాన్ని ప్రజలు జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించాలన్నారు.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136